తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

1 ఏప్రిల్ 2024

సంపుటి : 01

సంచిక : 304

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## రాష్ట్రపతి ముర్ముకు అవమానం

- అద్వానీకి భారతరత్న ప్రదానం సందర్భంగా ఘటన
- ప్రధాని మోడీ తీరుపై సర్వత్రా ఆగ్రహం

తరంగాలు-న్యూఢిల్లీ :

దేశ ప్రథమ పౌరులు అయిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మరోమారు అవమానించింది. బిజెపి సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని ఎల్‌కె అద్వానీకి భారతరత్న పురస్కారాన్ని అందజేసేందుకు రాష్ట్రపతి ఆయన నివాసానికి వెళ్లారు. ఆరోగ్యం సహకరించకపోవడంతో ఆయన రాష్ట్రపతి భవన్‌కు రాలేరని భావించి స్వయంగా ద్రౌపది ముర్మయే ఆదివారం అద్వానీ నివాసానికి వెళ్లి పురస్కారం ప్రదానం చేశారు. ఈ సమయంలో ఆరోగ్యం సహకరించనందున అద్వానీ కుర్చీలో ఆసీనులైవున్నారు. ఆయన పక్కనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూర్చున్నారు. అయితే అద్వానీకి రాష్ట్రపతి ముర్ము పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న సందర్భంలో కానీ, ఆ తర్వాత కానీ ప్రధాని మోడీ కుర్చీలో నుంచి లేచి నిలబడలేదు. రాష్ట్రపతి ముర్ము నిల్చుని ఉన్నా -మిగతా 2 లో

## నష్టపరిహారం ఇచ్చేదాకా వేటాడుతాం





- కరాకు రూ.25వేల పరిహారమివ్వాలి
- మళ్లీ బిందెలెందుకు ప్రత్యక్షమవుతున్నరు..?
- రాష్ట్రానికి ఏం చెదలు పట్టింది
- 2వ తేదీన రైతుల పక్షాన కలెక్టర్లకు వినతిపత్రాలివ్వాలి
- అధైర్య పడకండి.. అండగా నేనుంటా :బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్
- మెదక్, సూర్యాపేట, జనగామ జిల్లాల్లో ఎండిన వరి పంటల పరిశీలన

తరంగాలు సూర్యాపేట/ జనగామ

రాష్ట్రంలో ఎండిపోయిన పంటలకు ప్రతి ఎకరానికి రూ.25వేల చొప్పున నష్టపరిహారం ప్రకటించాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిమాండ్ చేశారు. ఈ నష్టపరిహారం ఇచ్చేదాకా రాష్ట్ర ప్రభుత్వాన్ని 'వేటాడుతాం.. వెంటాడుతాం.. ధర్నాలు చేస్తాం' అని హెచ్చరించారు. అవసరమైతే ఎక్కడికక్కడ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బయలుదేరారు. అనంతరం అక్కడ నుంచి సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లోనూ పర్యటించారు. జనగామ జిల్లా దేవరుప్పల మండలం ధరావత్‌తండాలో ఎండిన వరి పంట పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి -మిగతా 2 లో

## కాంగ్రెస్ గూటికి కడియం శ్రీహరి, కావ్య

- మాజీ ఎమ్మెల్సీ బీ. మోహన్‌రెడ్డి కూడా
- కండువా కప్పిన సీఎం రేవంత్



తరంగాలు- హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కూతురు, వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు.బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్‌రెడ్డి కూడా కాంగ్రెస్ గూటికి చేరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆదివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి వారు చేరుకున్నారు. సీఎం, దీపాదాస్‌మున్షితో చర్చించిన తర్వాత వారు కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ తొలిసారిగా ఎన్నికల బరిలోకి దిగుతున్న తన కూతుర్ని -మిగతా 2 లో



## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

- సోనియా నేతృత్వంలో సీఈసీ భేటీ
- మిగిలిన నాలుగు స్థానాలపై నిర్ణయం

తరంగాలు- హైదరాబాద్

కాంగ్రెస్ సీట్ల పంచాయితీకి నేడు శుభం కార్డు పడనుందని ఆ పార్టీ వర్గాలంటున్నాయి. సోమవారం ఢిల్లీలో జరగనున్న సెంట్రల్ ఎలక్షన్ కమిటీ(సీఈసీ) సమావేశంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఈసీ సభ్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి బయలుదేరి వెళ్లనున్నారు. పార్టీ అధినేత్రి సోనియా, రాహుల్, కేసీ.వేణుగోపాల్, అంబికా సోనీ, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ తదితరులు పాల్గొనే ఈ సమావేశంలో మిగిలిన నాలుగు సీట్లకు అభ్యర్థులను ప్రకటించే అవకాశముందని తెలుస్తోంది. రాష్ట్రంలోని 17 స్థానాలకు గాను కాగ్రెస్ ఇప్పటికే -మిగతా 2 లో



## ఉక్రెయిన్‌ను హెచ్చరించిన మస్క్

రష్యాతో జరుగుతున్న యుద్ధంలో రోజురోజుకూ ఉక్రెయిన్ పరిస్థితి బలహీన పడుతుందని, మాస్కోతో చర్చలకు కూర్చునే ముందు కీవ్ ఎంత భూభాగాన్ని కోల్పోతుంది, ఎంత మంది జీవితాలను వృథా చేస్తుంది అనేదే "అసలు ప్రశ్న" అని టెస్లా, స్పేస్‌ఎక్స్ సిఇఓ ఎలోన్ మస్క్ అన్నాడు. గత సంవత్సరం ఉక్రెయిన్ చాలా గొప్పగా చెప్పుకున్న ఎదురుదాడి విఫలమవుతుందని "ఏ మూరు?డైనా ఊహించగలడు" అని, "సహజ -మిగతా 4 లో

## హస్తం పార్టీకి ఆర్థిక కష్టాలు

- కాంగ్రెస్‌కు ఐటీ మరో షాక్
- రూ. 1,745 కోట్లకు సంబంధించి తాజా నోటీసు
- రూ.3,567 కోట్లకు పెరిగిన మొత్తం పన్ను డిమాండ్

తరంగాలు-న్యూఢిల్లీ

ఎన్నికల వేళ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌కు ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ వరుస షాక్‌లు ఇస్తున్నది. తాజాగా మరొక నోటీసును ఆ పార్టీకి పంపింది. 2014-15 నుంచి 2016-17 మదింపు సంవత్సరాలకు రూ. 1,745 కోట్లు చెల్లించాలని పన్ను డిమాండ్‌ను పెంచుతూ ఐటీ నుంచి ఈ నోటీసులు అందినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ తాజా నోటీసుతో ఐటీకి కాంగ్రెస్ చెల్లించాల్సిన మొత్తం పన్ను -మిగతా 2 లో



## ఆ నలుగురి పని పట్టాల్సిందే

- ఆ సీట్లు కచ్చితంగా గెలవాల్సిందే
- రంజిత్‌రెడ్డి, కడియం, దానం నాగేందర్‌ను వదలొద్దంటూ ఆదేశాలు
- చేవెళ్ల సభను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలంటూ సూచన
- : చేవెళ్ల, వరంగల్, పెద్దపల్లి, సికింద్రాబాద్ స్థానాలపై కేసీఆర్ నజర్



తరంగాలు- హైదరాబాద్

'పదవి లేకపోతే.. సీటివ్వకపోతే ఒకే కానీ అన్ని రకాలుగా అనుభవించి, పార్టీకి ద్రోహం చేసి, నన్ను మోసం చేసి పోయిన ఆ ముగ్గురిని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వదలొద్దు.. కచ్చితంగా ఓడించి తీరాలె అంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ ముఖ్య నేతలకు సూచించారు. ఎంపీ టిక్కెట్ ఇచ్చిన తర్వాత పార్టీ మారి 'హ్యాండిచ్చిన' -మిగతా 2 లో



## పాక్‌లో భారీ వర్షాలు

- 24 గంటల్లో 8 మంది పిల్లలు మృతి

పాకిస్థాన్ : పాకిస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రెండు రోజులుగా ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లోని వివిధ జిల్లాల్లో కురుస్తున్న తీవ్ర వర్షాల వల్ల జనజీవనం స్తంభించింది. అనేక ఇళ్లు కూలిపోవడంతోపాటు పలు చోట్ల తీవ్ర నష్టం వాటిల్లినట్టు విపత్తు నిర్వహణ అధికార ప్రతినిధి అన్వర్ షాజాద్ తెలిపారు. పలు ఘటనల్లో గత 24 గంట్లోనే 8 మంది పిల్లలు మరణించగా, మరో 12 మంది తీవ్రంగా గాయపడినట్టు వెల్లడించారు. మృతుల్లో మూడు నుంచి ఏడేళ్ల వయసున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు ఉన్నారని చెప్పారు. ఈ నెల ప్రారంభంలోనూ ఇదే ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల వల్ల సుమారు 30 మందికి పైగా మరణించిన సంగతి విదితమే.

తరంగాలు
Tharangalu Daily News Paper

# నష్టపరిహారం ఇచ్చేదాకా వేటాడుతాం

(మొదటి తరువాయి)

సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు ఆంబోతు సత్తమ్మ మాజీ సీఎం కేసీఆర్‌కు తమ సమస్యను వివరించారు. 8 ఎకరాల్లో వరి వేశానని, సాగునీరు అందక ఆరు ఎకరాల పంట ఎండిపోయిందని తెలిపారు. గతంలో నాలుగు బోర్లు వేసి నష్టపోయామని, ఇప్పుడు పంట చేతికి వస్తుందనుకుంటే ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన కూతురి పెండ్లి చేద్దామనుకున్నామని.. ఇలాంటి నష్టం ఎదురైందని తెలిపారు. దీనిపై కేసీఆర్ స్పందిస్తూ.. పంట ఎండిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోయి రైతులు ఏడుస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీలో పర్యటిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చే విధంగా రైతుల పక్షాన ఉండి పోరాడుతానని తెలిపారు. రైతులు అధైర్య పడొద్దని, అండగా ఉంటానని భరోసానిచ్చారు. అదేవిధంగా ఆంబోతు సత్తమ్మ కుమార్తె వివాహానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌కు సూచించారు. ఎండిన పంటను పరిశీలించి రైతుల గోడును వినడం జరిగింది కానీ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉందని, మాట్లాడలేకపోతున్నానని కేసీఆర్ అన్నారు. ఆయన వెంట మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే బండ ప్రకాష్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, క్యామ మల్లేశం తదితరులు ఉన్నారు.

సూర్యాపేట నియోజకవర్గంలోని తుంగతుర్తి, తదితర ప్రాంతాల్లో నీళ్లందక ఎండిపోయిన పంటలను కేసీఆర్ పరిశీలించారు. అనంతరం సూర్యాపేట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఒకప్పుడు పంటలు నష్టపోతే కేంద్రానికి నివేదిక పంపించాల్సి ఉండేదని, మూడు నెలల తర్వాత అధికారులు వచ్చి పరిశీలించి.. రిపోర్టు రాసేవారని, అయినా రైతులకు పరిహారం అందే పరిస్థితి ఉండేది కాదన్నారు. అందుకే ఆనాడు తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ పద్ధతిని మార్చేశానని తెలిపారు. భయంకరమైన రాళ్ల వాన పడి మహబూబాబాద్, ఖమ్మం.. ఇలా చాలా జిల్లాల్లో పంట నష్టం జరిగితే స్వయంగా వెళ్లి పరిశీలించి.. ఆ పొలంలోనే నిల్చుండి ఎకరానికి రూ.10వేల నష్టపరిహారం ప్రకటించడమే కాకుండా.. ఐదారు రోజుల్లోనే దాదాపు రూ.500 కోట్లకు పైగా నష్టపరిహారం రైతులకు అందించానని గుర్తు చేశారు. అదే ఇవాళ వడగండ్లతో కూడిన అకాల వర్షాలు పడి సుమారు లక్ష ఎకరాల్లో పంటలు ఎండిపోతే అడిగే దిక్కులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదేమైనా సరే.. రణరంగమైనా సరే.. ఈ ప్రభుత్వం మెడలు వంచి పరిహారం ఇప్పిస్తామని



చెప్పారు. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోయిన నాడు కూడా రూ.470 కోట్ల బకాయిలు పెట్టిపోతే.. మేం ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చామని, అదే ఈనాడు తాము ఏ బకాయిలు పెట్టలేదని తెలిపారు. 50 ఏండ్ల కాంగ్రెస్, టీడీపీ పరిపాలనలో ఏనాడు ఇవ్వని రూ.10వేల నష్టపరిహారం అందిస్తే.. ఆనాడు దాన్ని ఎకసెక్కం చేసి మాట్లాడారన్నారు. రూ.10 వేలు ఏమూల సరిపోద్ది.. రూ.20 వేలివ్వాలని ఆనాడు కాంగ్రెస్ నాయకులు అన్న మాటలను గుర్తు చేశారు. ప్రజల తరఫున మాట్లాడేటోళ్లు లేరని అనుకుంటున్నారా? ఒక మహాసముద్రం అంత బీఆర్ఎస్ పార్టీ ఉందని, ఊరుకోదని హెచ్చరించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ వందకు వందశాతం రైతుల పక్షాన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. పంటలను మీరే ఎండబెట్టారు కాబట్టి.. మీ అసమర్థత వల్లే ఎండిపోయినయి కాబట్టి నష్టపరిహారం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చి ఎన్యుమరేట్ చేయాలని సూచించారు. ఏ జిల్లాలో, ఏ మండలంలో, ఏ గ్రామంలో, ఏ రైతు పంట ఎంత ఎండిపోయిందనే లెక్కలు తీయాలన్నారు. ధరలు అన్నీ పెరిగినరు కాబట్టి.. ఎకరాకు రూ.25వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'మీరు ఒకర్నో.. ఇద్దర్నో కుక్కల్నో.. నక్కల్నో గుంజుకుని ఓహో.. అహా.. అని సంకలు గుద్దుకోవచ్చు.. అది చిల్లర రాజకీయ స్టంట్ మాత్రమే ప్రజల సమస్యల ముందు, వారి బాధ ముందు.. ఎండిపోయిన పంటల ముందు.. చిల్లర రాజకీయాలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో తిరిగి మళ్లీ బిందెలు ఎందుకు ప్రత్యక్షమవుతున్నరు..? ఎందుకు నీటిమోతలు స్టార్ట్ అయ్యాయంటూ సర్కారును నిలదీశారు. ప్రపంచ దేశాలు, యూఎన్‌ఓ, 15-16 రాష్ట్రాలు కొనియాడి అమలు చేసుకుంటున్న మిషన్ భగీరథ పథకం ఉండి కూడా రాష్ట్రంలో ఎందుకు మంచినీళ్ల కొరత వచ్చిందని ప్రశ్నించారు. చీఫ్ సెక్రెటరీ స్టేట్‌మెంట్‌లో సోర్సెస్ అన్నీ బరాబర్ ఉన్నరు.. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. తాను సీఎంగా ఉన్న సమయంలో ఈ టర్మ్‌లోగా భగీరథ కంప్లీట్ చేయకపోతే వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయదని.. ఓట్లు అడగదని ఛాలెంజ్‌గా చెప్పి పథకాన్ని పూర్తి చేశామన్నారు. ఆ తర్వాత ఐదేండ్లు బ్రహ్మాండంగా నడిపామని, బిందెపట్టుకొని ఆడబిడ్డ ఎక్కడా రోడ్డుపై కనిపించలేదని అన్ని మామయ్యాయని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ మంచినీళ్ల ట్యాంకర్లు ఎందుకు విచ్చలవిడి వ్యాపారం చేస్తున్నాయని, హైదరాబాద్ సిటీలో ట్యాంకర్లు పెట్టాల్సిన దుస్థితి ఎందుకు దాపురించిందని, ఇవీ ఆలోచించాల్సిన విషయాలని తెలిపారు. రాష్ట్ర అవతరణ అనంతరం చాలా దారుణంగా ఉన్న విద్యుత్ రంగాన్ని మూడు నెలల్లోనే సుమారు రూ.35వేలకోట్లు ఖర్చు చేసి.. రకరకాల పద్ధతులు అవలంబించి.. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీని సంప్రదించి.. మెదడును కరగదీసి.. విద్యుత్ రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దామని చెప్పారు. దేశంలో.. ఒక సెకండ్ కరెంట్ పోకుండా అన్నిరంగాలకు 24గంటలు కరెంట్ అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో కరెంటు పోతే వార్త అని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు ఉంటే వార్త అని విమర్శించారు.

## రాష్ట్రానికి ఏం చెదలు పట్టింది?

గత బీఆర్ఎస్ పాలనలో అగ్రగామిగా తెలంగాణ.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రానికి చెదలు పట్టి అస్తవ్యస్తంగా మారిందని మాజీ సీఎం కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కొత్తగా నడిపించేది ఏమీ లేదని, కొత్తగా మొద్దులు మోసేది లేదని, కట్టెలు కొట్టేది లేదని, కొత్త గడ్డపారలు పట్టి తవ్వేది లేదని, ఉన్న వ్యవస్థ ఉన్నట్లు నడిపించలేని అసమర్థత, అశక్తత రాష్ట్ర ప్రభుత్వానిదని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత, అవివేకం, తెలివితక్కువ తనం, అవగాహనా రాహిత్యం, దేన్నీ ఎట్లా వాడాలో తెలియని అర్భకత్వం తమకు కనిపిస్తుందని దుయ్యబట్టారు. ఉన్న కరెంటును, మిషన్ భగీరథను వాడుకునే తెలివి లేక.. మళ్లీ జనరేటర్లు, ఇన్వర్టర్లు, కన్వర్టర్లు, స్టెబిలైజర్లు కొనుక్కునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే పంటలను ఎండబెట్టిందని.. రైతులను వారే ఆదుకోవాలని లేకుంటే.. ఏప్రిల్ 2న బీఆర్ఎస్ శ్రేణులు రైతుల పక్షాన జిల్లాల్లో కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించాలని పిలుపునిచ్చారు. అదే రోజు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. హైదరాబాద్‌లో ప్రభుత్వానికి విజ్ఞాపన చేస్తారని చెప్పారు. పంటలకు బోనస్ కోసం ఏప్రిల్ 6న ఒక్క రోజు దీక్షలు చేయాలని పిలుపునిచ్చారు. రైతులను ఆదుకునే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని నిలదీస్తామని, నిరనసలు, ధర్నాలు చేపడతామని స్పష్టంచేశారు. రైతులు ఆత్మహత్య చేసుకోవద్దని.. వారి పక్షాన తాము పోరాడతామని తెలిపారు. సమావేశంలో మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు, జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థులు మల్లేష్, కంచర్ల కృష్ణారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ దీపిక, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్‌కుమార్, బొల్లం మల్లయ్యయాదవ్, చిరుమర్తి లింగయ్య, రవీంద్రనాయక్, పైళ్ల శేఖర్‌రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ముర్ముకు అవమానం

(మొదటి తరువాయి)

కూడా ఆయన కుర్చీలోనే కూర్చొనివున్నారు. రాష్ట్రపతి ముర్ము నిలబడి ఉండగా అద్వానీ, మోడీ కుర్చీల్లో కూర్చున్న చిత్రాలను రాష్ట్రపతి కార్యాలయం కూడా సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసింది. దేశ ప్రథమ పౌరురాలైన రాష్ట్రపతిని నిల్చని ఉండగా ప్రధాని మోడీ కుర్చీలో కూర్చోవడమంటే రాష్ట్రపతి పదవితో పాటు గిరిజనులను, మహిళలను అవమానించడమేనని సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.

రాష్ట్రపతి భవన్ ప్రొటోకాల్ ప్రకారం ఆరోగ్యం సహకరించనివారే కుర్చీలో కూర్చొని అవార్డును స్వీకరించవచ్చునని మాజీ రాష్ట్రపతి కోవింద్‌కు మీడియా కార్యదర్శిగా పనిచేసిన అశోక్ మాలిక్ తెలిపారు. అయితే ఈ కార్యక్రమం రాష్ట్రపతి భవన్‌లో జరగడం లేదని, అద్వానీ నివాసంలో జరిగిందని ఆయన పేర్కొన్నారు. అవార్డు ప్రదానం సమయంలోనే కాకుండా ఆ తర్వాత కూడా ముర్ము నిలబడి వుండగా..మోడీ కుర్చీలోనే కూర్చొని ఉండటం ఇప్పుడు విమర్శలకు తావిస్తోంది.

**ఉద్దేశ్యపూర్వకంగానే అవమానించారు : కాంగ్రెస్**

రాష్ట్రపతి ముర్ము గిరిజన మహిళ అయినందున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆమెను ఉద్దేశపూర్వకంగానే అవమానించారని కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ప్రధాని మోడీ మరోమారు గిరిజన మహిళ అయిన రాష్ట్రపతి ముర్మును అవమానించారు. ఇది తొలిసారి కాదు. కొత్త పార్లమెంటు భవన సముదాయాన్ని ప్రారంభించినప్పుడు రాష్ట్రపతిని ఆహ్వానించకుండా అవమానించారు. అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ట సమయంలోనూ రాష్ట్రపతిని పట్టించుకోలేదు. ప్రధాని మోడీ, బిజెపి మనస్తత్వమే మహిళలకు, దళితులకు, ఆదివాసీలకు వ్యతరేకమైన పదేపదే పునరావృతమైన ఈ అవమానకర ఘటనలు తేల్చిచెబుతున్నాయి' అని కాంగ్రెస్ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసింది.

**కనీస గౌరవం తెలియదా? : తేజస్వీయాదవ్**

నిత్యం సంప్రదాయాలు, సుద్దులు గురించి బిజెపి నేతలకు కనీస గౌరవ మర్యాదలు కూడా తెలియడం లేదని ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్ ఎద్దేవా చేశారు. 'రాష్ట్రపతి నిల్చునివుంటే కనీసం లేచి నిలబడి గౌరవం ఇవ్వాలన్న సంగతి కూడా ప్రధాని మోడీకి తెలియదా?' అని ఆయన ప్రశ్నించారు.

# కాంగ్రెస్ గూటికి కడియం శ్రీహరి, కావ్య

(మొదటి తరువాయి)

ఓడిపోయే పార్టీ తరఫున పోటీ చేయించదలచుకోలేదన్నారు. అందుకే పార్టీ మారుతున్నట్టు తెలిపారు. వరంగల్ పార్లమెంటు నియోజక వర్గం నుంచి పోటీ కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి పిలుపు వచ్చిందనీ, ఏఐసీసీ ప్రతినిధులు తమ నివాసానికి వచ్చి పార్టీలోకి ఆహ్వానించారని గుర్తు చేశారు. అయితే నియోజకవర్గ నేతలు, కార్యకర్తలను అడిగిన తర్వాతే తమ నిర్ణయాన్ని చెబుతానని వారికి చెప్పానన్నారు. వరంగల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిగా కావ్య పోటీ చేయనున్నట్టు ఆయన తెలిపారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ ఒడిదుడుకులు ఎదుర్కొంటోందనీ, నాయకులు అయోమయంలో ఉన్నారని వివరించారు. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వద్దంటేనే కడియం కావ్యకు వరంగల్ టికెట్ ఇచ్చారన్నారు. పదేండ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా.. తన వెంట ఉన్న నాయకులు, కార్యకర్తలు ప్రతిపక్షంలో ఉన్నట్టుగానే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడేమో అధికారం లేక ప్రతిపక్షంలో ఉన్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎవరికీ అన్యాయం చేయలేదనీ, కానీ తాటికొండ రాజయ్య, ఆరూరి రమేశ్, పసునూరి దయాకర్ పార్టీ మారినప్పుడు ఎవరూ మాట్లాడలేదన్నారు. ఇప్పుడు మాత్రం అందరూ మాట్లాడుతున్నారని తెలిపారు. కొంత మంది నెలల తరబడి పార్టీలో చేరతామని కాంగ్రెస్ వారి ఇండ్ల చుట్టూ తిరిగినా వారు చేర్చుకోలేదన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడలేదనీ, రియల్ ఎస్టేట్, భూకబ్జాలు చేయలేదని చెప్పారు. ప్రయివేటు యూనివర్సిటీలు పెట్టుకోలేదని అన్నారు. తనను విమర్శించే నైతిక అర్హత ఏ ఒక్కరికీ లేదని స్పష్టం చేశారు. తన 30 ఏండ్ల రాజకీయ జీవితంలో తనపై ఒక్క కేసు కూడా లేదన్నారు. చాలా మంది పార్టీని, ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని విచ్చలవిడిగా ఆస్తులు కూడబెట్టుకున్నారని తెలిపారు. తనను ఆశీర్వదించినట్టే తన బిడ్డను ఆశీర్వదించాలని ప్రజలను కడియం విజ్ఞప్తి చేశారు.

# ఆ నలుగురి పని పట్టాల్సిందే


(మొదటి తరువాయి)

చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను ఉద్దేశించి ఆయన ఈ విధమైన వ్యాఖ్యలు చేశారు. ఎన్నో ఏండ్ల నుంచి గులాబీ పార్టీకి వెన్నంటి ఉన్న ఉద్యమకారులు, సీనియర్లను కాదని, ఆ ముగ్గురిని అక్కున చేర్చుకుని అందలమెక్కిస్తే చివరకు నమ్మించి నట్టేట ముంచారంటూ ఆయన వాపోయారు. అందువల్ల చేవెళ్లలో రంజిత్‌రెడ్డిని, సికింద్రాబాద్‌లో దానంను, వరంగల్‌లో కడియంను (కాంగ్రెస్ నుంచి టిక్కెట్ వచ్చే అవకాశముంది) కచ్చితంగా ఓడించి తీరాలనీ, ఇందుకోసం శాయశక్తులా కృషి చేయాలని ఆయన ఆదేశించారు. సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా ఒక్కొక్కరుగా బీఆర్ఎస్‌ను వీడుతున్న తరుణంలో ఇటీవల ముఖ్య నేతలు, తనకు అత్యంత సన్నిహితులైన నాయకులతో కేసీఆర్ అంతర్గత సమావేశాన్ని నిర్వహించారని సమాచారం. ఈ సందర్భంగా ఆయన తాజా రాజకీయ పరిణామాలపై వారితో చర్చించారు. రంజిత్‌రెడ్డి, దానం నాగేందర్, కడియం శ్రీహరి తదితరులు పార్టీ మారటానికి గల కారణాలపై ఆయన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ సీటు గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. 'సిట్టింగైన పసునూరి దయాకర్‌ను పక్కనబెట్టాం. దీంతో ఆయన కాంగ్రెస్‌లోకి పోయారు. సీనియర్ అయిన ఆరూరి రమేశ్‌కు మనం టిక్కెట్ ఇవ్వకపోవటంతో ఆయన బీజేపీ కండువా కప్పుకుని, ఆ పార్టీ నుంచి బరిలోకి దిగారు. కడియం శ్రీహరి కోసం వీరిద్దరినీ వదులుకుని, ఆయన కుమార్తెకు టిక్కెటిస్తే, ఏ మాత్రం కృతజ్ఞత లేకుండా మనల్ని మోసం చేశారు అంటూ కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిసింది. రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేని రంజిత్‌రెడ్డికి టిక్కెటిచ్చి, చేవెళ్ల ఎంపీని చేస్తే ఆయన కూడా ఇప్పుడు మోసం చేశారని వాపోయారు. రాష్ట్రంలోని మొత్తం 17 సీట్లలో మొదట అభ్యర్థిని ప్రకటించింది చేవెళ్లేనని ఆయన గుర్తు చేశారు.మరోవైపు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహారంపైనా కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు వినికిడి. వాస్తవానికి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి, కేసీఆర్ ప్రగతి భవన్‌ను వీడిన తర్వాత, ఆయన ఎక్కడుండాలనే చర్చ జరిగినప్పుడు 'నాకు జూబ్లీహిల్స్‌లో పెద్ద ఇల్లు ఉంది, మీరు నా తండ్రి లాంటి వారు, మీరు నా ఇంట్లో ఉండొచ్చు అంటూ ప్రకటించిన దానం బీఆర్ఎస్‌లో గెలిచి, సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ తరపున ఎంపీగా పోటీ చేస్తూ పార్టీని ఆగం పట్టించాడంటూ కారు పార్టీ అధినేత అసహనాన్ని వ్యక్తం చేసినట్టు వినికిడి. వీరితోపాటు పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేశ్ నేత తనకు టిక్కెట్ రాదని తెలిసి, కాంగ్రెస్‌లోకి జంప్ అవటం పట్ల కేసీఆర్ ఆగ్రహాన్ని వ్యక్తం చేసినట్టు తెలిసింది. అందువల్ల ఆయా నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు, మోసం చేసిన వారి పని పట్టేందుకు గట్టి కృషి చేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.

కాసాని గెలుపు ఖాయం చేవెళ్లలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు ఖాయమని కేసీఆర్ ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 13న చేవెళ్లలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు లక్ష మంది దాకా సమీకరించాలని ఆయన పార్టీ శ్రేణులను ఆదేశించారు.

# హస్తం పార్టీకి ఆర్థిక కష్టాలు

(మొదటి తరువాయి)



డిమాండ్ (వడ్డీలు, పెనాల్టీలు కలిపి) రూ.3,567 కోట్లకు పెరిగినట్టయ్యింది. తాజా పన్ను నోటీసులు 2014-15 (రూ. 663 కోట్లు), 2015-16 (దాదాపు రూ. 664 కోట్లు), 2016-17 (దాదాపు రూ. 417 కోట్ల)కి సంబంధించినవిగా సమాచారం. అధికారిక వర్గాలు రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉన్న పన్ను మినహాయింపును తొలగించాయి. పార్టీలకు వచ్చిన మొత్తం వసూళ్లపై పన్నును విధిస్తున్నాయి సోదాల సందర్భంగా దర్యాప్తు ఏజెన్సీలు కొంతమంది నాయకుల నుంచి స్వాధీనం చేసుకున్న డైరీలలో చేసిన "థర్డ్ పార్టీ ఎంట్రీల"కు కూడా కాంగ్రెస్‌పై పన్ను విధించారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. రూ. 1,823 కోట్లు చెల్లించాలని ఐటీ శాఖ నుంచి నోటీసులు అందాయని ప్రధాన ప్రతిపక్షం శుక్రవారం తెలిపిన విషయం విదితమే. మునుపటి సంవత్సరాలకు సంబంధించిన చెల్లింపులకు సంబంధించి ఐటీ అధికారులు ఇప్పటికే పార్టీ ఖాతాల నుంచి రూ.135 కోట్లను విత్‌డ్రా చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంలో కాంగ్రెస్ కోర్టును ఆశ్రయించింది. ఈ కేసు నేడు (సోమవారం) సుప్రీంకోర్టు ముందుకు వచ్చే అవకాశం ఉన్నది. ఈ విషయంలో ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్ హైకోర్టు నుంచి ఎలాంటి ఉపశమనాన్ని ఆ పార్టీ పొందలేకపోయింది. ఇతర డైరీలలో బీజేపీ నేతల పేర్లతో కూడిన థర్డ్ పార్టీ ఎంట్రీలకు ఎలాంటి పన్నూ విధించలేదని కాంగ్రెస్ నేతలు వాదిస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో బీజేపీ "ట్యాక్స్ టెర్రరిజం"లో మునిగిపోయిందనీ, ప్రధాన ప్రతిపక్ష పార్టీని ఆర్థికంగా కుంగదీస్తున్నదని వారు ఆరోపించారు. ఇలా చేయటం ద్వారా ఎన్నికల సమయంలో ఆటంకం కలిగిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ విషయమై ఎన్నికల కమిషన్(ఈసీ)కి కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది.

# నేడు డిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి తరువాయి)

13 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించింది. మిగిలిన ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్, వరంగల్ స్థానాలకు నేడు అభ్యర్థులు ఖరారు కానున్నారు. ఖమ్మం నుంచి పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, మల్లు నందిని, తుమ్మల యుగంధర్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నేత వంకాయలపాటి రాజేందప్రసాద్ పేరు కొత్తగా తెరపైకి వచ్చింది. ఆ జిల్లాకు చెందిన మంత్రుల కుటుంబాల నుంచి ముగ్గురు టికెట్ ఆశిస్తుండటంతో వారందరినీ పక్కన పెట్టి రాజేంద్రప్రసాద్‌కు అవకాశం ఇవ్వడం ద్వారా ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని అధిష్టానం ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. వరంగల్ సీటు కోసం బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్‌తో పాటు డి. సాంబయ్య, అద్దంకి దయాకర్ పోటీ పడుతున్నారు. ఇది ఇలాఉండగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు అతని కూతురు, ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య కంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో మొదటి నుంచి టికెట్‌పై ఆశలు పెట్టుకున్న వారికి ఆశా భంగం తప్పదని రాజకీయ వర్గాలంటున్నాయి. పార్టీ మారిన సిట్టింగ్ ఎంపీ పసూనూరి సీటు గ్యారెంటీతోనే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. అయితే చివరి వరకు ఎవరికి సీటు దక్కుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. కరీంనగర్ టికెట్ కోసం హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, సంతోష్ కుమార్ మొదటి నుంచి పోటీ పడుతున్నారు. అల్గిరెడ్డి పేరు ఖరారైందని వార్తలు వచ్చినప్పటికి చివరి క్షణంలో తీన్మార్ మల్లన్న పేరు తెరపైకి వచ్చింది. హైదరాబాద్ పార్లమెంట్ స్థానానికి మస్కతితో పాటు ఫిరోజ్ ఖాన్ పోటీ పడుతున్నారు. అనూహ్యంగా ఈ స్థానం నుంచి ఓ టెన్నిస్‌స్టార్‌తో పాటు సుప్రీంకోర్టు అడ్వకేట్, షానవాజ్ తుబుసుం పేర్లు వినిపిస్తున్నాయి. రాష్ట్ర, జిల్లా నేతలు, పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేల అభిప్రాయాలను స్వీకరించిన ఏఐసీసీ, వారిచ్చిన సలహాలు, సూచనల మేరకు తుది జాబితాను సీఈసీకి పంపింది. ప్రజా బలం, కుల సమీకరణలు, పార్టీకి చేసిన సేవలు, విధేయత తదితర అంశాలను ప్రాతిపదికగా తీసుకుని చర్చించి సీట్లపై అధిష్టానం ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం.

# ఇంటి దూలం మీద పడి ఏడు సంవత్సరాల బాలుడు మృతి

పినపాక/తరంగాలు




ఖమ్మం తోగు గ్రామం బుగ్గ గ్రామపంచాయతీ పరిధిలో బండ్ల చంద్రయ్య వయసు 35 సంవత్సరాలు ఎస్టి కోయ వ్యవసాయం అతని కుమారుడైన బండ్ల సాయి హర్ష అనే పిల్లవాడు మామిడి చెట్టు కింద స్నేహితులతో ఆడుకుంటుండగా బండ్ల నాగేశ్వరరావు అనే అతను ఇల్లు కట్టుకోవడానికి అదే మామిడి చెట్టు కింద ఇంటి దూలాలు చెక్కే పని చేసుకుంటున్నాడు ఈరోజు మధ్యాహ్నం ఒకటిన్నర గంటల ప్రాంతంలో నాగేశ్వరరావు చెక్కిన దూలం కర్రను ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా పక్కకు పడేస్తుండగా దూలం కర్ర అక్కడే మామిడి చెట్టు కింద ఆడుకుంటున్న బండ్ల సాయి హర్ష అనే ఏడు సంవత్సరాల బాలుడు పై పడి బలమైన గాయం అయ్యి అక్కడికక్కడే మృతి చెందినాడు చనిపోయిన పిల్లవాడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది.

# కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

### –ద్వితీయ పర్యాయం మండల అధ్యక్ష పదవి వరించినందుకు పలువురికి కృతజ్ఞతలు

తరంగాలు/ వరంగల్ టౌన్



రెండవసారి పర్వతగిరి కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి గుర్తించి ఇచ్చినందుకు కాంగ్రెస్ రాష్ట్రపార్టీ నాయకులకు కృతజ్ఞతలు. . పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ను మండలాధ్యక్షుడు చేసినందుకుగాను రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు కి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ రావు కి కుందూరు వెంకట్ రెడ్డి కి అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు సీనియర్ నాయకులు అలాగే మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులకు ఎంపిటిసి లకు సొసైటీ డైరెక్టర్లకు యువజన కాంగ్రెస్ నాయకులకు గ్రామ పార్టీ అధ్యక్షులకు పలు అనుబంధ సంఘాల అధ్యక్షులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో గెలుపు కొరకు కృషి చేస్తానని ఎల్లవేళలా సేవ చేసేందుకు తోడ్పడుతానని అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

# ఎండిన పొలాలను పరిశీలించిన ఎంపీ వద్దిరాజు




తరంగాలు/హైదరాబాద్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, చంద్రావతి, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం తదితర ప్రముఖులతో కలిసి నేలకొండపల్లిలో ఎండిన పంట పొలాలను పరిశీలించారు.ఎండిన పంట పొలాలను సందర్శించి రైతన్నల ఆత్మస్థైర్యాన్ని మరింత పెంపొందించాలని,అండగా ఉంటామని భరోసానివ్వాల్సిందిగా పార్టీ ఆదేశాల మేరకు వారు నేలకొండపల్లిలో పర్యటించారు.ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల కేంద్రంలోని పూర్తిగా ఎండిపోయిన వరి పంటపొలాలను వారు సందర్శించి, పరిశీలించారు.రైతులతో మాట్లాడి ప్రభుత్వంతో పోరాడి ఎకరాకు 10వేల చొప్పున నష్టపరిహారం ఇప్పిస్తామని ధైర్యంగా ఉండాలని చెప్పారు



# కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే రాష్ట్ర అభివృద్ధి

### –బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్






తరంగాలు ప్రతినిధి/జనగామ

వరంగల్ పార్లమెంట్ విజయానికి సిద్ధమయ్యేందుకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో బూత్ అధ్యక్షులు, బూత్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సన్నాక సమావేశంలో బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ వరంగల్ అభ్యర్థిగా అధిష్టానం నా పేరును ప్రకటించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈసారి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా కాషాయ జెండా ఎగరా వేస్తామనే నమ్మకం మీ అందరిని చూస్తుంటే కలుగుతుందని అన్నారు. రేపటి మన తెలంగాణ భవితను మార్చబోతుంది ఈ గెలుపెనని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలే దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని అన్నారు. ధర్మబద్ధమైనది మోదీ పాలన, అవినీతి, దోపిడీమయమైనది కాంగ్రెస్ పాలన అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి మోదీ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. ఆర్టికల్ 370ను రద్దు చేసి కాశ్మీర్ ను భారతదేశంలో అంతర్భాగం చేసిన ఘనత నరేంద్రమోడీదన్నారు. జాతీయ రహదారులు, వెలుగుతున్న లైట్లు, ఐదు కేజీల బియ్యం, ఉపాధి హామీ పనులు, సిమెంట్ రోడ్లు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేసిన ఘనత కేవలం ప్రధాని నరేంద్ర మోడీదని గుర్తు చేశారు. ఇంటింటికి మరుగుదొడ్లు ఏర్పాటు చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అన్నీ కూడా దాదాపు కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే నడుస్తున్నయని అన్నారు. ఆర్థిక వ్యవస్థ, నేషనల్ హై వేస్, విమానాశ్రయాల నిర్మాణం ఇలా అన్నింట్లోనూ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా మన భారత్ ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబాల కోసం ఆలోచన చేస్తున్నయే తప్ప దేశం కోసం, దేశ ప్రజల కోసం కాదని అన్నారు. కుంభకోణాల పార్టీగా కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లుగా అప్రతిష్టను మూట కట్టుకుందని అన్నారు. మన లక్ష్యం ఒకటే భారతీయ జనతా పార్టీ జెండాను వరంగల్ పార్లమెంటులో ఎగరవేయలని పిలుపునిచ్చారు. ఈ వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని ప్రధాని నరేంద్ర మోడీ కి కానుకగా ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తకు ఉందని అన్నారు. రేపు మనం గెలవబోయే ఈ స్థానం ప్రజల గెలుపుగా, భారతీయ జనతా పార్టీ కార్యకర్తల విజయంగా చరిత్రలో నిలుస్తుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారి మురళీధర్ గౌడ్,రాష్ట్ర పార్టీ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ ధర్మారావు,జిల్లా అధ్యక్షులు దశమంత రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ రామారావు,మాజి ఎమ్మెల్యేలు రాజేశ్వర రావు, వన్నల రాములు,మాజి కార్పొరేషన్ చైర్మన్ రాజయ్య యాదవ్, అసెంబ్లీ కన్వినర్ అంజి రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ కుమారస్వామి,నాయకులు సుభాష్, నల్గొండ ప్రభారి కేబీఎన్ రెడ్డి,మునుగొడు ప్రభారి విజయ రావు, మోర్చ జిల్లా అధ్యక్షులు వెంకట్ రెడ్డి,అశోక్ మండల పార్టీ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉన్నత విద్యను అభ్యసించి భావి భారత పౌరులుగా ఎదగాలి

### –ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి






తరంగాలు ప్రతినిధి/నర్సంపేట

విద్యార్థులందరూ ఉన్నత విద్యను అభ్యసించి భావి భారత పౌరులుగా ఎదగాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని ప్రముఖ విద్య సంస్థ విస్డామ్ స్కూల్లో శనివారం రాత్రి జరిగిన గ్రాడ్యుయేషన్, అన్యువల్ డే సెలబ్రేషన్స్ కు ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై మాట్లాడుతూ ఆ సరస్వతి దేవి ఆశీస్సులతో చిన్నారులందరి జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని అదే విధంగా విద్య ద్వారానే సమాజం అభివృద్ధిని సాధిస్తుందని ,విద్య ద్వారానే విద్యార్థులు అందరూ సంస్కారవంతులుగా సమాజంలో తయారవుతారన్నారు.విద్య గౌరవాన్ని పెంచుతుంది విద్య ప్రతి ఒక్కరిని సమాజంలో అత్యున్నత స్థాయిలో నిలబెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మండల ,పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఎంఆర్ ఫంక్షన్ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే



తరంగాలు–ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం ఉప్పరిపల్లి గ్రామానికి చెందిన బొజ్జ అమరేందర్ రెడ్డి (కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బల్మూరు మండల పరిధిలో తుమ్మంపేట స్టేజి దగ్గర జినుకుంటా కనకాల మైసమ్మ తల్లి దేవస్థానం సమీపంలో నిర్మించిన నూతన గార్డెన్, ఫంక్షన్ హాల్ నీ ప్రారంభించిన డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు, వంశీకృష్ణ తో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమ్రాబాద్ మండల జడ్పీటీసీ ట్రస్ట్ ఛైర్పర్సన్ డాక్టర్, అనురాధ, మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, జడ్పీటీసీ ప్రతాప్ రెడ్డి,అచ్చంపేట మునిసిపల్ కౌన్సిలర్లు, ఉప్పరిపల్లి గ్రామ అధ్యక్షులు,కార్యకర్తలు, అభిమానులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ మండల స్థాయి క్రికెట్ బహుమతుల ప్రధానోత్సవం

తరంగాలు–వలిగొండ రూరల్



మండల పరిధిలోని అరూరు గ్రామంలో ఏఐవైఎఫ్ వలిగొండ మండల సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన క్రీడోత్సవాల ముగింపు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం సుద్దాల సాయికుమార్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ ప్రధానోత్సవ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధర్మేంద్ర, సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ముఖ్య అతిథిలుగా హాజరై క్రికెట్ పోటీల్లో గెలుపొందిన లింగరాజు పల్లి క్రికెట్ టీం కి మొదటి బహుమతి, అరూర్ టీం కు రెండవ బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధర్మేంద్ర మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం పూర్తిగా అవసరమని, గ్రామీణ స్థాయి నుండే క్రీడలను ప్రోత్సహించి అధిక నిధులు కేటాయించాలన్నారు.ప్రస్తుత సమాజంలో యువత, విద్యార్థులు కేవలం పుస్తకాలకు మాత్రమే పరిమితమైన సమయంలో, యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఏ ఐ వై ఎఫ్ క్రీడలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పోలె పాక యాదయ్య, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పెరబోయిన మహేందర్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బబ్బూరి శ్రీధర్, నాయకులు మేడి దేవేందర్, మారుపాక వెంకటేష్,ఎం.డి నయీమ్, బహుమతి దాత చిలకమర్రి నారాయణ, దుప్పల్లి జావిద్, జక్కడి శ్రీనివాసరెడ్డి, రవ్వ శివ, జోలం మల్లేష్, మహేష్, మెట్టు సంతోష్, మారుపాక లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# సహకార రంగం బలోపేతం కావాలి

**-రైతులను ఆదుకునేలా కమిటీల ఏర్పాటు**
**-దుబారాను అరికట్టకపోతే ఖజానాపై భారం**



**హైదరాబాద్/తరంగాలు**
సహకార వ్యవస్థలో దగుల్బాజీలు చేరడం వల్ల అది నిర్వీర్యం అవుతోంది. రైతులను ఆదుకుని వారికి అండగా నిలవాల్సిన సహకారరంగం పూర్తిగా కట్టుతప్పింది. సహకార బ్యాంకులు తమ విధానాలను పూర్తిగా తుంగలో తొక్కాయి. నిజానికి గ్రామస్థాయిలో సహకార రంగం బలంగా ఉంటే.. రైతులు బలపడతారు. సహకారరంగంతో పాటు మార్కెట్ వ్యవస్థ కూడా బలంగా ఉండాలి. తెలంగాణలో రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేసినా అవి కేవలం ఓ రాజకీయ కమిటీలుగా పనిచేసాయి. పదవుల కోసం సృష్టించిన కమిటీలుగా దిష్టిబొమ్మలులగా నిలిచాయి. దీనిని ప్రకటించినప్పుడు ఆనాటి సిఎం సిఎం కెసిఆర్ ఎన్నో ఆదర్శాలు ప్రకటించారు. రైతు సమన్వయ సమితులు ఎక్కడా ఒక్క రైతు సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవు. మార్కెట్లో రైతులు పడిగాపలు కాసినా, ధరలు రాక అవస్థలు పడ్డా,,ధాన్యం తడిసి నెత్తీనోరు మొత్తుకున్నా దానికి నాటి ఛైర్మన్‌గా, నేడు ఎమ్మెల్యేగా ఉన్న పల్లా రాజేశ్వరరెడ్డి ఎక్కడా కానరాలేదు. నిజానికి రైతులకు అండగా ఉండాల్సిన సమన్వయ సమితులు ఉత్సవ విగ్రహాల్లా మారాయి కనుకనే రైతులపై కేంద్రంతో పోరాడుతున్నారు. తెలంగాణకు సంబంధించి రైతువిధానాలు రూపొందించడంలో ఈ సమితి పూర్తిగా విఫలం అయ్యింది. రైతులు తమ బాధలు పడలేక అందరి లాగే తానూ ఏదో పట్నం వెళ్లి పనిచేసుకుంటూ పొట్ట పోసుకుంటానని నిర్ణయించు కుంటే..ప్రజల గతేం కానుందో ఊహించుకోవాలి. వ్యవసాయం పడావు పడితే ప్రజలకు అన్నపానీయాలు దొరకవు...ఆధునిక యువతకు వ్యవసాయంపై బొత్తిగా అవగాహన లేకపోవడం కూడా మనకు ప్రమాదమే... అందుకే వ్యవసాయాన్ని ప్రాథమిక స్థాయి నుంచి విద్యలో పాఠ్యాంశంగా చేర్చాలి. అప్పుడే ప్రజలకు అవగాహన పెరుగుతుంది. రైతులకు కావాల్సింది సకాలంలో నీరు రావడం.. నిరంతరాయంగా విద్యుత్ అందుబాటులో ఉండడం.. పెట్టుబడి కోసం బ్యాంకులు విరివిగా రుణాలు ఇవ్వడం..ఇవన్నీ సక్రమంగా జరిగిన తరవాత పంటలను ఎలాంటి పేచీలు లేకుండా కొనుగోలు చేయడం.. ఇలా చేస్తే మన పొలాల్లో వారు బంగారాన్నే పండిస్తారు. అందుకు అవసరమైన వాతావరణం సృష్టించాలి. రైతులకు అలక రాకుండా.. వారు నైరాశ్యం చెందకుండా వెన్నుతట్టి ప్రోత్సహించాలి. రతైఉబంధు పేరుతో దుబారాగ చేయడం కూడా సరికాదు. వ్యవసాయాన్ని పండగ చేయాలన్న ఆలోచనతో కార్యాచరణకు దిగాలి. వ్యవసాయం దండుగ అన్న నానుడి నుంచి వ్యవసాయం పండుగ అనేలా చేయాలి. రైతులు నిశ్చింతంగా వ్యవసాయం చేయొచ్చు అన్న భావన కలిగించాలి. గత పదేళ్లలో తీసుకున్న చర్యలు మేలుచేసేవిగా లేవనే చెప్పాలి. పంటల కొనుగోళ్ల సమయంలో రైతులకు ఆందోళన లేకుండా పంటలను అమ్ముకోవడం లేదు. నిశ్చింతంగా మార్కెట్‌కు వచ్చి పంటలను చక్కగా అమ్ముకోగలిగేలా మార్కెట్ విధానాలు అవలంబించాలి. అప్పుడే సంపూర్ణ ప్రోత్సాహం దక్క గలదు. అయితే మార్కెటింగ్ వ్యవస్థ ఒక్కటే సక్రమంగా లేకపోవడంతో ఏటా రైతులు పండించిన పంటలను మద్దతు ధరలకు అమ్ము కోలేక పోతున్నారు. ఆర్థికంగా అండగా నిలవాలన్న విధంగా కార్యక్రమాలు చేయాలి. అప్పుడే దేశం కూడా ఆర్థికంగా పుంజుకుంటుంది. ప్రజలకు తక్కువ ధరలో ఆహారధాన్యాలు అందుతాయి. ఎగుమతుల ద్వారా విదేశీమారకం సంపాదించుకోగలుగుతాం. ఆలా చేయనంత కాలం భారత అన్నదాతల తలరాత మారదు. కేవలం రైతుబంధు, ఉచిత విద్యుత్ సరఫరాతో సత్ఫలితాలు రావని గుర్తించడం లేదు. రైతుబంధులోనూ వ్యవసాయం చేయని వారి ఖాతాల్లో నగదు పడిపోతోంది. దీనిని సమీక్షించాల్సిన అవసరం ఉంది. పొరంబోకు భూములున్న వారికి రైతుబంధు పేరుతో లక్షల్లో జమ చేసారు. దీనిపై సమీక్షించాలి. ఇలా డబ్బు వృధాను అరికట్టాలి. వ్యవసాయం చేస్తున్నారా లేదా.. ఆ భూముల్లో ఏ పంటలు పండుతున్నాయో గుర్తించాలి. ఇలాంటి భూములకు ఉచిత విద్యుత్ ఇస్తూ గృహవినియోగదారులపై ఛార్జీల భారం మోపడం సరికాదు. నీటిసౌకర్యం పెరగడంతో తెలంగాణలో ధాన్యం దిగుబడులు కూడా పెరిగాయి. అయితే ఈ మేరకు కొనుగోళ్లు మాత్రం సాగడం లేదు. చివరి గింజవరకు ధాన్యం కొంటామన్న ప్రకటనకు కట్టుబడి విస్తృత ఏర్పాట్లు చేయాలి. తెలంగాణలో చేపట్టిన రైతుబంధు పథకం ఎంతగా దుర్వినియోగం అయ్యిందో చూశాం. దీనిని గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటు. వారికి అందించిన పెట్టుబడి ప్రోత్సాహకం అన్నది వారిలో భరోసా కల్పించేదిగా మాత్రమే ఉండాలి. రైతును రాజు చేసేందుకు, వ్యవసాయాన్ని పండగ చేసేందుకు తీసుకొచ్చిన రైతుబంధు పథకం కేవలం ఓట్ల పథకంలా మారింది. చెరువుల పునరుద్దరణ కార్యక్రమాలు డొల్ల అని తేలాయి.

# సీసీకెమెరాల ఏర్పాటుతో నేరాల గుర్తింపు

**-పట్టణాల్లో ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సాహం**
**- పలుపట్టణాల్లో సహకారాం అందిస్తున్న దాతలు**



**హైదరాబాద్/తరంగాలు**
శాంతి భద్రతల పరిరక్షణలో సీసీకెమెరాల పాత్ర కీలకంగా మారింది. దీంతో పోలీసులు వీటిని ఏర్పాటు చేసేందుకు ఎక్కడిక్కడ ప్రోత్సహిస్తున్నారు. సిసి కెమెరాల ఏర్పాటుకు సంఘాలను పిలిచి మాట్లాడుతున్నారు. ఓ మోస్తరు పట్టణంలో ఇప్పుడు వీటి ఏర్పాటు సాగుతోంది. 33 జిల్లాల కేంద్రాలతో పాటు చోటమోటా పట్టణాల్లో కూడా వీటి ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నారు. స్థానికంగా ఉన్న వ్యాపారులను ఇతరలను పిలిచి మాట్లాడుతున్నారు. ఇటీవల అనేక కేసుల్లో సిసి కెమెరాల ఫుటేజీ బాగా పనికి వస్తోంది. నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో అవి కీలకంగా మారాయి. అందుకే కాలనీలు మొదలు,రోడ్లకు ఇరువైపులా వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహిస్తున్నారు. దాతల నుంచి సహకారం తీసుకుని సిసి కెమెరాల ఏర్పాటును చేయిస్తున్నారు. సిసి కెమెరాలు ఉన్నచోట జరిగే నేరాల్లో త్వరాగా ఫలితాలు వస్తున్నాయని పోలీస్ అధికారులు కూడా ప్రకటించారు. ఇకపోతే నగరంలో పది లక్షల సీసీ కెమెరాల ఏర్పాటే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు గతంలోనే డిజిపి తెలిపారు. ప్రజా భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అనివార్యమన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతోనే గొలుసు చోరీలను నివారించ గలిగారు. సీసీ కెమెరాలు అలసిపోయేవి కావని, 24గంటలు పనిచేస్తూనే ఉంటాయని, దీని ద్వారా నేరగాళ్ల ఆచూకిని త్వరగా గుర్తించే వీలుంటుందన్నారు. పోలీస్ సిబ్బంది ఉన్న ఎనిమిదిగంటల మాత్రమే నిఘా ఉండగలరని, అంతకుమించి ఉండే పరిస్థితి ఉండదు. ఒకవేళ నేరగాళ్లను గుర్తించిన కేసుల సమయంలో సాక్ష్యులుగా వీరు ఉండలేరని, అదే సీసీ కెమేరాలైతే నిజనిర్ధారణ వేగంగా అవుతుందన్నారు. కోర్టుల్లో కూడా సీసీ కెమెరాల ద్వారా ఎటువంటి సంశయం లేకుండా శిక్షలు విధించే అవకాశాలు ఉంటాయి. అందుకే నగరంలో అన్ని ప్రాంతాల్లో ఈ సీసీ కెమేరాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రధాన ప్రాంతాల్లో ఈ సీసీ కెమేరాలు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రాన్ని నేరరహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు పోలీస్‌శాఖ విశేషంగా కృషి చేస్తున్నది. దానికి ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తున్నది. దేశంలోనే తెలంగాణ పోలీసింగ్‌కు మంచి గుర్తింపు కూడా వచ్చింది. దానిని కాపాడుకుంటూ మరింత పేరుపొందేలా, ప్రజల్లో భరోసా కల్పించేలా ముందుకు సాగుతున్నారు. ఇటీవల అనేక కేసుల పరిష్కారంలో సిసి కెమెరాల ఫుటేజీ కీలకంగా మారింది.

# అనంత ప్రాణకోటిని కాపాడుకోవాలి !



**తిరుమల-తరంగాలు**: ఈ ప్రపంచంలో అనంత ప్రాణకోటి ఉంది. మనిషి తను బతుకుతూ.. తనపరిసరాలను బతికించుకోవాలి. తోటి జీవకోటిని కాపాడుకోవాలి. లేకుంటే మనమనుగడ కూడా ప్రశ్నార్థకం కాగలదు. జీవకోటిలో తెలివితేటలున్న మనిషి మాత్రం అనుకున్నదే తడవుగా ఫలితం వెంటనే కనబడాలని చూస్తాడు.పశు పక్ష్యాదులు, ఎడారుల్లో సంచరించే జీవులు, ఉభయచరాలు ఎంతో ఓర్పు, సహనంతో కాలం వెళ్ళ బుచ్చుతాయి. మున్ముందు కాలం అనుకూలంగా ఉంటుందన్న ఆశతో ప్రతికూల పరిస్థితుల్ని తట్టుకొని జీవిస్తాయి. ఒక పేదవాడు తన ఇంటిముందు ఓ మొక్క నాటాడు. కొన్ని రోజులకు అది పెరిగి పెద్దదయింది. అది పండ్లు ఇచ్చి ఆకలి తీర్చుతుందని ఆశపడ్డాడు. చాలా రోజులు ఎదురు చూశాడు. కాని, అలా జరగలేదు. తగినంత ఆహారం అందక శరీరంతోపాటు మనసూ బలహీనపడింది. ఫలితంగా, అతడి నిరీక్షణ- కాలాన్ని మరింత పొడిగించిన భావన కలగజేసింది. విసుగు తెప్పించింది. కోరిక నెరవేరలేదని అతడిలో కోపాగ్ని రగిలింది. విచక్షణా జ్ఞానం కోల్పోయాడు. పూత, కాత రెండూ లేని చెట్టు ఎందుకని దాన్ని నరికివేశాడు. మరుసటి రోజు తెల్లవారి లేచి చూస్తే పడిపోయిన చెట్టుకు ఒక పువ్వు పూసి ఉంది. ఆ సన్నివేశం చూశాక అతడిలో దుఃఖం పొంగుకొచ్చింది. ఆ చెట్టును పట్టుకుని విలపించాడు. తొందరపడ్డానని బాధపడ్డాడు. జీవితం ఇలాగే అనూహ్య తీర్పునిస్తుంది. కారణం, అది నిత్యనూతనం. అందువల్లే 'ఫలితం పని చేసేవాడి చేతిలో లేదు. అది కాలపురుషుడి నిర్ణయం' అని గీత చెబుతుంది. కాలనికి అనుగుణంగా మనం కూడా ముందుకు సాగాలి. అప్పుడే ఫలితం వస్తుంది.

## మరణంపై యేసుక్రీస్తు గెలిచిన విజయోత్సవమే ఈస్టర్ పునరుత్థానం

**-సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకం కరుణ**



**తరంగాలు- చివ్వేంల**
మున్సిపాలిటీలోని 4వ వార్డు ఖాసీంపేట నందు బేతెస్థ ప్రార్థన మందిరంలో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా ఈస్టర్ ఆరాధనా నిర్వహించి అనంతరం ప్రేమ విందు, స్విట్స్, అరటి పండ్లు పంచిపెట్టి, కొంతమందికి బాప్తిస్మము యిచ్చి మాట్లాడారు. మరణంపై యేసుక్రీస్తూ గెలిచిన విజయోత్సవంగా( పునరుత్థానాన్ని) క్రైస్తవులు ఈస్టర్ పండుగగా జరుపుకుంటారని తెలిపారు..అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలోని చర్చి లలో ఈస్టర్ ఆరాధన లు నిర్వహించడం జరిగింది. పలు కార్యక్రమాలలో దుర్గం కరుణ శ్రీ, కొమ్ము హొసన్నా, మీసాల తీతు, బుడిగే నాగరాజు,యడవెల్లి యేసుపాదం,ఆదిమూళ్ళ బాబు, మామిడి ఉపేందర్, రాజు, పేతురు, అబ్రాహాము,కిరణ్, దావీదు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిగా నేరళ్ల ప్రభుదాస్



**తరంగాలు-- చందూరు**
బహుజన్ సమాజ్ పార్టీ 93 మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిగా నేరళ్ల ప్రభుదాస్ ను పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావు ఆధ్వర్యంలో ఇటీవల నల్గొండలో నిర్వహించిన సన్నాక సమావేశంలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఇచ్చిన బాధ్యతలను బహుజన సమాజం పట్ల సబ్బండ వర్గాలకు ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీ అగ్రకుల పేదల పక్షంగా నా కర్తవ్యాన్ని నెరవేరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో -ఆర్డినేటర్ మంతపురి బాలన్న, ఉపాధ్యక్షులు దాగిళ్ళ దయానంద్, ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని, తదితరులు పాల్గొన్నారు.

## ఉక్రెయిన్‌ను హెచ్చరించిన మస్క్

(మొదటి తరువాయి)

రిహద్దులులేని భూభాగాన్ని రక్షించుకోవటం చాలా కష్టం" అని శనివారం తన ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో చేసిన ఒక పోస్ట్‌లో మస్క్ పేర్కొన్నారు. "ఆయుధ పాటవంగానీ, వైమానిక దళ ఆధిక్యతగానీ లేని ఉక్రెయిన్ అత్యంత బలమైన రష్యా సైన్యంపై దాడి చేయడం విషాదకరమైన పరిణామాలకు దారితీసిందని" అని మస్క్ రాశారు. రష్యాతో కొనసాగుతున్న యుద్ధంలో 4,44,000 మంది ఉక్రెయిన్ సైనికులు మరణించారని, వీరిలో గత సంవత్సరం ఎదురుదాడిలో 166,000 కంటే ఎక్కువ మంది చనిపోయారని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ గత నెలలో అంచనా వేసింది. అయినప్పటికీ, ఫిబ్రవరి 24, 2022 నుండి తమ దేశానికి చెందిన 31,000 మంది సైనికులు మాత్రమే మరణించారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ ఫిబ్రవరిలో పేర్కొన్నారు. యుద్ధం మరింత కాలం కొనసాగితే ఉక్రెయిన్ తిరిగి పొందలేనంతగా మరింత భూభాగాన్ని కోల్పోతుందని, చివరకు ఒడెస్సా కూడా పతనమై ఉక్రెయిన్‌కు నల్ల సముద్రం అందుబాటులో లేకుండా పోతుందని, ఇలా జరగకముందే ఉక్రెయిన్ రష్యాతో శాంతి చర్చలు ప్రారంభించటం మంచిదని తన అభిప్రాయంగా మస్క్ రాశారు. 2022 ప్రారంభంలో సంఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి ఎలోన్ మస్క్ ఉక్రెయిన్‌పై తన అభిప్రాయాన్ని అనేక సార్లు మార్చుకున్నారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి స్టార్‌లింక్ ఇంటర్నెట్ టెర్మినల్స్, ఉపగ్రహ ఆధారిత నెట్‌వర్క్‌కు యాక్సెస్‌ను కీవ్‌కు ఆయన ఉచితంగా అందించారు. అయితే నల్ల సముద్రంలోని రష్యా నౌకాదళానికి వ్యతిరేకంగా ఉక్రెయిన్ ఉపయోగిస్తుందనే భయంతో క్రిమియా సమీపంలో ఈ సేవలను సక్రియం చేయడానికి ఆయన నిరాకరించారు. ఒకవేళ ఈ సేవల ప్రభావంతో యుద్ధం తీవ్రతరమైతే అందులో తనూ భాగస్వామిగా మారేవారే. ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధం గురించి విస్తృతంగా మాట్లాడటానికి మస్క్ తన ఎక్స్ ఖాతాను ఉపయోగిస్తున్నారు.
క్రిమియాపై తనకు హక్కు ఉన్నదనే వాదనను ఉక్రెయిన్ విడిచిపెట్టి, తటస్థతను ప్రకటించాలని, నాలుగు ప్రాంతాలను- డొనెట్స్క్, లుగాన్స్క్, ఖెర్సన్, జాపోరోజీ- రష్యన్ ఫెడరేషన్‌లో చేరడంపై కొత్త రిఫరెండా నిర్వహించడానికి అనుమతించాలని ఆయన ప్రతిపాదించి ఒక సంవత్సరానికి పైగా అవుతోంది. ఉక్రెయిన్‌లో యుద్ధం ప్రారంభం కావటానికి ముందు కీవ్, పాశ్చాత్య దేశాలకు రష్యా చేసిన ప్రతిపాదనతో ఈ ప్రతిపాదన పోలి ఉంది. అయితే మాస్కో మొదట్లో డొనేట్స్క్, లుగాన్స్క్‌లలో స్వయంప్రతిపత్తి కోసం మాత్రమే డిమాండ్ చేసింది. ఉక్రెయిన్ తో అర్థవంతమైన చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని మాస్కో నొక్కిచెప్పింది. అయితే ఉక్రేనియన్ నాయకత్వం "భౌతిక వాస్తవికతను" అంగీకరించడానికి సిద్ధంగా లేదని రష్యా అంటోంది. 2022 నుండి ఉక్రెయిన్ సరిహద్దులు తీవ్రంగా మారిన వాస్తవాన్ని ఉక్రెయిన్ పరిగణనలోకి తీసుకోవాలని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ శనివారం అన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి



తరంగాలు -చివ్వేంల
రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ ఇంచార్జ్ సెక్రెటరీ రామ నర్సమ్మ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని బండమీది చందుపట్ల, పిల్లల జగ్గు తండ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలోసిబ్బంది ఎల్క కృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, మహేందర్, వీరన్న, సందీప్, మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన మన్నెం రంజిత్ యాదవ్



తరంగాలు- పెద్దవూర
నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన చల్లా శీనయ్య, పద్మ కుమారుడు నాగరాజు యాదవ్ నందిని ల వివాహానికి ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నడ్డి నరేష్ యాదవ్, కాంసాని శ్రీను, పల్లెబోయిన సత్యనారాయణ, కాంసాని వంశీ, గుండ్ల మదుసుదన్, చల్ల సాంబయ్య, నడ్డి శేఖర్, అటికం నాగరాజు, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రన్ ఫర్ జీసస్




తరంగాలు- చివ్వేంల
గుడ్ ఫ్రైడే, ఈస్టర్‌లను పురస్కరించుకుని చివ్వేంల గ్రామం లో ఆదివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చివ్వేంల మన్నా చర్చి ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాస్టర్ బి. సామ్యేల్ జెండా ఊపి రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పాస్టర్ బి. సామ్యేల్ మాట్లాడుతూ మానవాళి పాప విమోచనానికి యేసు క్రీస్తు తన ప్రాణాలను శిలువలో అర్పించిన రోజున గుడ్ ఫ్రైడేగా, తిరిగి మూడో రోజు ఆదివారం సమాధి లో నుండి లేచిన రోజును ఈస్టర్ గా జరుపుకుంటామని తెలిపారు. సంగీత పరిచర్య బెన్ని బ్రదర్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విశ్వాసులు, సంఘ పెద్దలు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

తరంగాలు-చండూరు




స్థానిక కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానకి వరంగల్ నిట్ ప్రొఫెసర్ డాక్టర్ చెరుకు రామలింగస్వామి ముఖ్య అతిథిగా హాజరు అయి విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యత, జీవితంలో వాళ్ళ లక్ష్యంను ఎలా చేరుకోవాలో దిశా నిర్దేశం చేసారు. డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో ఉండి చదివినట్టు అయితే జీవితంలో మీ లక్ష్యంను చేరుకోవొచ్చు అని జీవితంలో ఉన్నత స్థానాన్ని చేరుకోవడానికి మెలుకువలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ గొట్టి పర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్య యొక్క ప్రాముఖ్యత వివరిస్తూ ఈ పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి నాట్లైత్ ఉన్నత స్థానాన్ని చేరుకుంటారు అని తెలియచేసారు. పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మహబూబ్ అలీ మాట్లాడుతు పాఠశాల ప్రాముఖ్యతను తెలియచేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆట పాటలతో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జి కే. శేఖర్ రెడ్డి, పాఠశాల ఇంచార్జ్జు కే. స్వప్న, సరిత, వైస్ ప్రిన్సిపాల్ మిల్క్ రాజు, ఉపాధ్యాయని ఉపాధ్యాయూలు శేఖర్, చారీ, తాజోద్దీన్, పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు చారిత్రాత్మక అవసరం

- డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు



తరంగాలు -పెద్దవూర
లోక్ సభ ఎన్నికలో నల్లగొండ నుంచి కుందూరు రఘువీర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఉభయ తెలుగు రాష్ట్రాల మాజీ సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వరు అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల హాలియా లోరిటర్డ్ ఉద్యోగుల భవనంలో సమాచారం హక్కు చట్టం పై అవగాహన కల్పించి మాట్లాడారు.రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పాలన నిర్ణయాలు అభినందనీయమని అన్నారు. ఈ ఎన్నికల్లో ఆర్టి ఐ కార్యకర్తలు, మేధావులు విద్యావంతులు కాంగ్రెసును గెలిపించాలని కోరారు. దేశానికి గాంధీ కుటుంబ త్యాగం మరువలేమని, కాంగ్రెస్ బలహీనమైతే దేశం బలహీనం అవుతుందని తెలిపారు.కాంగ్రెస్ తోనే సమాచార హక్కు చట్టం సాధ్యమైందని లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు దేశ అభివృద్ధికి మలుపు అని అన్నారు. సమాచార హక్కు చట్టం వ్యవస్తాపక అధ్యక్షులు యారమాద కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం లో మాట్లాడారు.మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి, ఆయన వారసుడు నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘువీర్ ను గెలిపించేందుకు మేధావులు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీవోను అందరికి ఆన్లైన్ విధానంలో అందుబాటులో ఉండేలా, ఆన్లైన్ విధానంలో ఆర్టిఐ దరఖాస్తుల స్వీకరిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు. దేశ సమగ్రతను, దేశభక్తి, బహుళ జాతుల సంస్కృతులను, లౌకికవాదం, సమానత్వం రక్షించబడాలంటే దేశంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రభుత్వం దీర్ఘకాలిక నిర్ణయాలు అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తున్నాయి. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విజన్ ను ముందుకు తీసుకుపోయే విధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందన్నారు. కావున ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ఎక్కువ లోక్ సభ స్థానాలు గెలిచే బాధ్యత తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ హయాంలోనే సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, గృహహింస చట్టం, పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా సమాజంలో జరుగుతున్న అవినీతిని బయటకు తీసేందుకు ఆర్టిఐ కార్యకర్తలు నిత్యం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్టిఐ చట్టం వచ్చిన తర్వాత సామాన్యుడు గౌరవం పెంచిందని, గతంలో అధికారులు సామాన్యులను పరిగణలోకి తీసుకునేవారు కాదని, ఆర్టిఐ చట్టం అమల్లోకి వచ్చిన తరువాత 140 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం అధికారులకు ఏర్పడిందన్నారు. సమాచార హక్కు చట్టం కమిషనర్లను కొద్ది రోజుల్లోనే నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఈ రోజు పేర్కొనడం హర్షనీయమన్నారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలు నిజం కావాలంటే ఆర్టిఐ చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ప్రస్తుత పార్టీలు గుర్తించకపోవడం దారుణం అన్నారు. మేధావులు, ఉద్యోగులు, జర్నలిస్టులు అందరూ ఏకతాటిపై వచ్చి ప్రజాస్వామ్యంలో ఓటు పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఓటు ద్వారానే మన దేశ అభివృద్ధి ఆధారపడి ఉందని, దీనిని దేశంలోని యువత ప్రతి ఇంట్లో తమ కుటుంబ సభ్యులకు వివరించాలని ఆయన కోరారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్లగొండ లోక్ సభ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని, ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి దైవదీనం,జిల్లా అధ్యక్షులు భైరు సైదులు,చిత్రం శ్రీనివాస్,నియోజకవర్గం అధ్యక్షులు ప్రకాష్, సమాచార హక్కు మండల అధ్యక్షులు మూల శేఖర్ రెడ్డి జయంత్, పృధ్వి,రజనీకాంత్, అబ్రర్, మూల శ అన్వర్, ఇబ్రహీం, రామకృష్ణ, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం



తరంగాలు- పెద్దవూర
సమాచార హకు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని సమాచార హకు చట్టం వ్యవస్థాపక అధ్యక్షులు యారమాద కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా లోని రిటైర్డ్ ఉద్యోగుల సమావేశ మందిరం లో సమాచార హక్కు చట్టం పై అవగాహన కలిపించారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారీతనం కోసం ఆర్‌టీఐ ఎంతో దోహదపడుతోందని అన్నారు. ప్రజలు కోరిన సమాచారాన్ని సంబంధిత అధికారులు 30 రోజుల్లోపు అందించాలని సూచించారు. అలా ఇవ్వని అంశాలపై ప్రజలు, పౌర సమాచార అధికారులతో నల్గొండ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. పౌర సమాచార అధికారులు సకాలంలో సమాచారం ఇవ్వకుంటే చట్టం ప్రకారం అప్పీలేట్ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.సమాచారం చెప్పడం ఆ సమాచారం కలిగివున్న వారి బాధ్యత. ప్రజలు తెలుసుకునే హక్కు ఉందని, ప్రభుత్వానికి చెప్పే బాధ్యత ఉందని సుప్రీంకోర్టు అనేక సందర్భాల్లో తీర్పులు ఇచ్చిందని తెలిపారు. ప్రభుత్వ పాలన సవ్యంగా ఉండాలన్నా, అవినీతిని అరికట్టాలన్నా, సత్యంకోసం, స్వేచ్ఛకోసం, నీతికోసం, ప్రజా శ్రేయస్సు కోసం, సంక్షేమ అభివృద్ధి ఫలాల కోసం భావించాలన్నారు. అధికార యంత్రాంగంలో జవాబుదారీతనం, పారదర్శకత పెంపొందించడం సహ చట్టం లక్ష్యంఅని తెలిపారు. ఈ చట్టం అనేక రకాల సమాచారాన్ని వెలుగులోకి తీసుకువస్తున్నందున, జనరంజకపాలన, ప్రజాశ్రేయస్సు సాధ్యపడతాయన్నారు. మారుమూల ప్రాంతాలలోని పరిస్థితులను గమనించినట్లయితే, పెద్దోళ్ళు పంచాయతీలను ఇతర ఉద్యోగులను తమకు అనుగుణంగా ఉంచుకొని, ప్రజాధనం, సంక్షేమ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులకు చేరకుండా అడ్డుపడుతూ ఉంటారన్నారు. మరికొన్ని చోట్ల ఏ అధికారి ఏ తప్పుడు కాంట్రాక్ట్ ద్వారా ప్రజాధనం వృధా చేస్తున్నాడో తెలియదు. ప్రభుత్వం నుంచి సమాచారం అడిగినప్పుడు మాత్రమే వాస్తవాలు బయటకొస్తాయని,అలాంటి తప్పులు మళ్ళీ జరగకుండా నివారించడం సాధ్యపడుతుందని తెలిపారు. సహ చట్టం అన్ని శాఖల పనితీరును ప్రశ్నించింది, ఆయా శాఖల్లో జరుగుతున్న పనుల గురించి ఎప్పటికప్పుడు సకాలంలో ప్రజలకు తెలియచెప్పిందని, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో సమగ్రంగా అమలు కావడానికి సమాచార హక్కు చట్టం వారధిగా నిలుస్తున్నదని తెలిపారు. అధికార యంత్రాంగం పొరపాట్లు చేయకుండా ఈ చట్టం ఉపయోగపడుతున్నది. ప్రజాశ్రేయస్సుకు భంగం కలిగించే చీకటి పనులను అంతం చేయడానికి అండగా నిలిచిందని అన్నారు.పేద ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని అక్రమాలకు పాలుపడిన వారి చిట్టాను వెలుగులోకి తీసుకొచ్చి పేదవాళ్లకు భరోసానిచ్చిందని తెలిపారు. ఇప్పుడు ప్రతి పౌరుడికి చట్టబద్ధమైన హక్కు ఉన్నది. అన్ని కార్యాలయాల్లో ఈ చట్టం ప్రకారం కోరిన సమాచారాన్ని అందించడం కోసం అధికారులున్నారన్నారు.సమాచార హక్కు చట్టం గురించి క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం కూడా చేస్తున్నది. తద్వారా ప్రభుత్వం కాంక్షిస్తున్న పారదర్శక, అవినీతిరహిత వ్యవస్థ కోసం కృషిచేస్తున్నది. తెలంగాణ సమాచార కమిషన్ దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ ఉన్నప్పుడు కూడా కొంతకాలం టెలిఫోన్ ద్వారా కేసులు విచారించి కొన్ని కేసులు పరిష్కరించిందని అన్నారు. తెలంగాణ సమాచార కమిషన్ చేస్తున్న కృషి అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. ఈ చట్టం ప్రకారం సమాచారం అడిగి తెలుసుకోవడం చాలా సులభం. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు ఉంటుందని అక్కడి ప్రజా సమాచార అధికారి ఫోన్ నెంబర్ ఉంటుందని ఆప్రభుత్వ కార్యాలయంలోనికి వెళ్లి రూ. 10 రూపాయలు చెల్లించి, లేక తెల్ల రేషన్ కార్డు ఉంటే ఒక జిరాక్స్ పెట్టి సెక్షన్6(1) కింద దరఖాస్తు చేసుకుంటే,మండల స్థాయిలో, ఐదు రూపాయలు, జిల్లా, రాష్ట్రస్థాయిలో పది రూపాయలు రుసుం చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రల స్థాయి ముఖ్య సలహాదారులు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షురాలు హేమలత,జిల్లా అధ్యక్షులు బైరు సైదులు, నియోజకవర్గం అధ్యక్షులు ప్రకాష్,పెద్దవూర మండల అధ్యక్షులు మూల శేఖర్ రెడ్డి, ఇబ్రహీం, శ్రీనివాస్, బాల క్రిష్ణ, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సెలవురోజు అక్రమ మట్టి దందా

- అదివారం యథేచ్ఛగా మండల కేంద్రంలో మట్టి రవాణ
- కన్నెత్తి చూడని అధికారులు

తరంగాలు- బెజ్జంకి
ప్రభుత్వ సెలవు రోజుల్లో అక్రమ మట్టి దందా మండలంలో ఆగడం లేదు.ఎలాంటి అనమతుల్లేకుండా కేవలం అధికారుల మాముళ్లలోనే సాగుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆదివారం ప్రభుత్వ సేలవు రోజున సైతం మండల కేంద్రంలో యథేచ్ఛగా మట్టి రవాణ సాగడంతో పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు అక్రమంగా సాగిస్తున్న మట్టి రవాణ వైపు కన్నెత్తి చూడకపోవడంతోనే మాఫీయాదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.అక్రమాలను అరికట్టాల్సిన అధికారులే మాముళ్ల మత్తులోనే విధులు నిర్వర్తిస్తున్నారని జిల్లాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి అక్రమ మట్టి రవాణను నిలువరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# బిజినెస్

## ఏప్రిల్ నుంచి జరిగే మార్పులివే..
## ఎన్పీఎస్ లాగిన్ టు క్రెడిట్ కార్డు రివార్డుల్లో చేంజెస్ ఇలా..!

## టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్‌కు రూ.6,300 కోట్లు వచ్చాయ్.. కానీ అంతలోనే..!




దేశీయ రెండో అతిపెద్ద సాఫ్ట్‌వేర్ సర్వీసెస్ ఎక్స్‌పోర్టర్ ఇన్ఫోసిస్‌కు భారీగా ట్యాక్స్ రిఫండ్ లభించింది. ఇన్‌కమ్ ట్యాక్స్ రిఫండ్ ఆర్డర్స్ ప్రకారం.. గత 11 అసెస్మెంట్ ఇయర్స్ కి సంబంధించి రూ. 6,329 కోట్ల విండ్ ఫాల్ గెయిన్స్ అందాయి. ఆర్థిక ఏడాది 2023- 24 నాలుగో త్రైమాసికంలో ఈ రిఫండ్స్ లభించినట్లు కంపెనీ తెలిపింది. ఈ రిఫండ్స్ లో వడ్డీ సహా రిఫండ్ నగదు ఉన్నట్లు తెలిపింది. ఆదాయపు పన్ను శాఖ చెల్లించిన ట్యాక్స్ రిఫండ్స్.. ఆర్థిక ఏడాది 2007- 08 నుంచి 2018- 19 వరకు అందులో 2016- 17 ఆర్థిక ఏడాది మినహాయించి ఉన్నాయి. 11 ఏళ్లకు సంబంధించిన ట్యాక్స్ రిఫండ్ చేసినట్లు తమ రెగ్యులేటరీ ఫైలింగ్ లో వెల్లడించింది ఇన్ఫోసిస్. పాత ట్యాక్స్ రిఫండ్స్ చెల్లించిన ఆదాయపు పన్ను శాఖ.. అంతలోనే ఇన్ఫోసిస్‌కు పెద్ద షాక్ ఇచ్చింది. అసెస్మెంట్ ఇయరు 2022- 23 కి సంబంధించి రూ. 2,763 కోట్లు ట్యాక్స్ డిమాండ్ నోటీసులు పంపించింది. అంటే ఆ ఏడాదికి సంబంధించి ఇంకా రూ.2,763 కోట్లు ట్యాక్స్ బకాయిలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం రెగ్యులేటరీ ఫైలింగ్ లో ఇన్ఫోసిస్ తెలిపింది. ‘ మార్చి 31, 2024 తో ముగిసే త్రైమాసికం, సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక నివేదికలపై ఈ ఆర్డర్ల చిక్కులను లెక్కించే ప్రక్రియలో కంపెనీ ఉంది’ అని పేర్కొంది ఇన్ఫోసిస్ మరోవైపు.. అసెస్మెంట్ ఇయర్ 2011- 12 కు సంబంధించి రూ. 4 కోట్ల ట్యాక్స్ బకాయిలు ఉన్నట్లు ట్యాక్స్ డిమాండ్ నోటీసులు ఇన్ఫోసిస్ అనుబంధ సంస్థలకు అందినట్లు తెలుస్తోంది. ఆర్థిక ఏడాది 2023 లో కంపెనీ ఏకీకృత ఆదాయ పన్ను ఖర్చులు రూ. 9,214 కోట్లుగా చూపించింది. అంతకు ముందు ఆర్థిక ఏడాదిలో ఇది రూ.7,964 కోట్లుగా ఉంది. అలాగే ఇన్ఫోసిస్ అనుబంధ సంస్థలకు అసెస్మెంట్ ఇయర్ 2021- 22, 2018- 19 కి సంబంధించి రూ. 145 కోట్లు, 2022- 23 కి సంబంధించి రూ. 127 కోట్లు, 2022- 23 కి సంబంధించి రూ. 5 కోట్లు ట్యాక్స్ బకాయిలు ఉన్నట్లు వేరు వేరుగా ట్యాక్స్ డిమాండ్ నోటీసులు అందినట్లు సమాచారం. అయితే, అందులో ఓ కంపెనీకి అసెస్మెంట్ ఇయర్స్ 2007- 08, 2008- 09, 2016- 17 కి సంబంధించి రూ. 4 కోట్ల రిఫండ్ అమౌంట్ వచ్చినట్లు తెలుస్తోంది

ఆర్థిక సంవత్సరంతోపాటు ఆర్థికపరమైన అంశాల్లోనూ కొన్ని నిబంధనలు, మార్పులు జరుగబోతున్నాయి. ఎన్పీఎస్ లాగిన్ తోపాటు క్రెడిట్ కార్డులకు రివార్డులు, బీమా రంగంలో ఈ-ఇన్సూరెన్స్, ఎస్బీఐ డెబిట్ కార్డ్ చార్జీల పెంపు తదితర నిబంధనలు అమల్లోకి రానున్నాయి.



**ఇక ఎన్పీఎస్ లాగిన్ కావాలంటే..**

రోజురోజుకు ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోతున్న నేపథ్యంలో పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ) కీలక నిర్ణయం తీసుకున్నది. నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్పీఎస్) ఖాతాల లాగిన్ కోసం ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని పూర్తిగా పునర్వ్యవస్థీకరించింది. దీని ప్రకారం ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2-ఫ్యాక్టర్ ఆధార్ అథంటికేషన్ విధానం అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం ఎన్పీఎస్ సిస్టమ్ లోని సెంట్రల్ రికార్డ్ కీపింగ్ ఏజెన్సీ (సీఆర్ఏ) లోకి వెళ్లాల్సి ఉంటది. ఈ విషయమై 2024 మార్చి 15న పీఎఫ్ఆర్డీఏ సర్క్యులర్ జారీ చేసింది.

**ఎస్బీఐ డెబిట్ కార్డు చార్జీల మోత**

దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు (ఎస్బీఐ) తన ఖాతాదారుల డెబిట్ కార్డు చార్జీలు పెంచేసింది. పెంచిన కొత్త చార్జీలు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. క్లాసిక్ డెబిట్ కార్డులు, సిల్వర్, గ్లోబల్, కాంటాక్ట్ లెస్ డెబిట్ కార్డులపై వార్షిక నిర్వహణ ఫీజు రూ.125 నుంచి రూ.200లకు పెరిగింది. యువ, గోల్డ్, కాంబో డెబిట్ కార్డు, మై కార్డ్ నిర్వహణ చార్జీలు రూ.175 నుంచి రూ.250లకు, ప్లాటినం డెబిట్ కార్డు చార్జీ రూ.250 నుంచి రూ.325, ప్లాటినం బిజినెస్ కార్డు ఫీజు రూ.350 నుంచి రూ.425లకు పెంచింది. పెరిగిన చార్జీలపై అదనంగా జీఎస్టీ పే చేయాల్సి ఉంటది.

**మారిన క్రెడిట్ కార్డు వినియోగ నిబంధనలు..**

ఇప్పటి వరకూ అద్దె చెల్లింపులపై రివార్డు పాయింట్లు అందిస్తున్న ఎస్బీఐ కార్డు ఇక నుంచి ఆ రివార్డులు ఇవ్వదు. అరూమ్, ఎస్బీఐ కార్డ్ ఎలైట్, సింప్లీ క్లిక్ కార్డుల వాడకం దారులపై ప్రతికూల ప్రభావం ఉంటది.

ఐసీఐసీఐ బ్యాంకుతోపాటు, యెస్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డుల సాయంతో విమానాశ్రయాల్లో ఫ్రీ లాంజ్ యాక్సెస్ పొందడానికి కీలక నిబంధనలో మార్పులు తెచ్చాయి. ఐసీఐసీఐ బ్యాంక్, యెస్ బ్యాంకు క్రెడిట్ కార్డుల యజమానులు ఇంతకుముందు త్రైమాసికంలో ఖర్చును బట్టి ఎయిర్ పోర్ట్ లాంజ్ యాక్సెస్ అవుతుంది. ఐసీఐసీఐ బ్యాంకు కార్డు దారులు రూ.35 వేలు, యెస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు దారులు రూ.10వేలు, యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు దారులు రూ.50 వేలు ఖర్చు చేయాలి. ఐసీఐసీఐ బ్యాంకుకు చెందిన కోరల్ క్రెడిట్ కార్డు, మేక్ మై ట్రిప్ ఐసీఐసీఐ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ ప్లాటినం క్రెడిట్ కార్డులకు ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయి. యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డులకు ఏప్రిల్ 20 నుంచి అమలవుతాయి.

**ఇన్సూరెన్స్ పాలసీకి డిజిటలైజేషన్ తప్పనిసరి**

ఇక నుంచి అన్ని రకాల ఇన్సూరెన్స్ పాలసీలను డిజిటలైజ్ చేస్తారు. జీవిత, ఆరోగ్య, జనరల్ ఇన్సూరెన్స్ పాలసీలన్నీ ఎలక్ట్రానిక్ పద్ధతిలోనే అందించాల్సి ఉంటది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి కొత్త నిబంధన అమల్లోకి వస్తుంది.

## సడెన్ షాకిచ్చిన 2 బ్యాంకులు..
## రుణ రేట్లు పెంపు.. ఏప్రిల్ 1 నుంచే అమలు!

ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ కస్టమర్లకు సడెన్ షాకిచ్చింది. వివిధ రుణాలకు సంబంధించిన వడ్డీ రేట్లను సవరిస్తున్నట్లు ప్రకటించింది. రుణ రేట్లను 10 బేసిస్ పాయింట్ల మేర పెంచుతున్నట్లు ప్రకటించింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజా నిర్ణయంతో వడ్డీ రేట్లు 2.75 శాతం నుంచి 2.85 శాతానికి చేరాయి. ఏప్రిల్ 3 నుంచి 5వ తేదీ వరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య పరపతి విధాన సమీక్ష సమావేశం ఉంది. ఈ నిర్ణయాలు వెలువడనున్న తరుణంలో బ్యాంక్ వడ్డీ రేట్లు పెంచడం గమనార్హం. దీంతో కస్టమర్లపై అదనపు భారం పడనుంది. పెంచిన వడ్డీ రేట్లు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని బ్యాంక్




ఆఫ్ ఇండియా తన రెగ్యులేటరీ ఫైలింగ్ లో పేర్కొంది. దీంతో ఈ రేట్లతో అనుసంధానమైన లోన్స్ మరింత ప్రియం కానున్నాయి. మరోవైపు.. ప్రస్తుతం రెపో రేటు 6.5 శాతంగా ఉంది. దీంతో రెపో ఆధారిత లెండిగ్ రేటు 9.35 శాతానికి చేరింది. ఈ కారణంగా రేపో ఆధారిత రుణాలు తీసుకున్న కస్టమర్లపై అదనపు భారం పడనుంది. ఈఎంఐలు ఎక్కువ కట్టాల్సి వస్తుందిమరో బ్యాంక్ వడ్డీ రేట్లు పెంపు.. ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన ఇండియన్ బ్యాంక్ సైతం తమ కస్టమర్లకు సడెన్ షాకిచ్చింది. ఇండియన్ బ్యాంక్ కూడా వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. రుణ రేట్లు 5 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. కొత్త వడ్డీ రేట్లు ఏప్రిల్ 3 నుంచి అమలులోకి వస్తాయని తెలిపింది. ప్రస్తుత రెపో రేటు 6.5 శాతంగా ఉంది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో రెపో ఆధారిత రుణ రేటు 9.35 శాతానికి చేరింది

# స్పోర్ట్స్

## సుదర్శన్, మిల్లర్ వీరబాదుడు
## హైదరాబాద్‌కు రెండో ఓటమి

ఐపీఎల్ చరిత్రలోనే రికార్డ్ స్కోర్‌తో చరిత్ర సృష్టించిన సన్‌రైజర్స్ హైదరాబాద కు షాక్ తగిలింది. సొంతమైదానంలో గుజరాత్ టైటాన్స్ జోరుముందు కమిన్స్ సేన నిలవలేకపోయింది. బ్యాటర్లు పోరాడగలిగే స్కోర్ అందించినా పసలేని బౌలింగ్‌తో ఆరెంజ్ ఆర్మీ రెండో ఓటమి మూటగట్టుకుంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో చిత్తుగా ఓడిన గుజరాత్ ఆదివారం జులు విదిల్చింది. ఇంపాక్ట్ ప్లేయర్ సాయి సుదర్శన్(45), డేవిడ్ మిల్లర్(44 నాటౌట్), శుభ్‌మన్ గిల్(36)లు కీలక ఇన్నింగ్స్ ఆడగా.. విజయ్ శంకర్(14 నాటౌట్) సుడిగాలిలా విరుచుకుపడ్డాడు. దాంతో, గుజరాత్ ఏడు వికెట్ల తేడాతో గెలుపొందింది సన్‌రైజర్స్ నిర్దేశించిన 162 పరుగుల ఛేదనలో ఓపెనర్లు శుభ్‌మన్ గిల్(36), వృద్ధిమన్ సాహాలు(25)లు ధనాధన్ ఆడారు. అచ్చొచ్చిన మైదానంలో గిల్ మరింత ప్రమాదకరంగా కనిపించాడు. ఇద్దరూ తొలి వికెట్‌కు 36 పరుగులు జోడించారు. ఆ తర్వాత కాసేపటికే గిల్‌ను మయాంక్ బుట్టలో



వేసుకున్నాడు. ఆ తర్వాత సాయి సుదర్శన్ తన బ్యాటింగ్ షోతో మ్యాచ్ స్వరూపాన్నే మార్చాడు. విధ్వంసక హిట్టర్ మిల్లర్‌తో కలిసి 50 ప్లస్ స్కోర్ చేశాడు. సుదర్శన్ వెనుదిరిగాక వచ్చిన విజయ్ శంకర్, మిల్లర్‌తో కలిసి లాంఛనం ముగించాడు.

## పేస్‌తో పడగొట్టిన ఢిల్లీ
### చెన్నై జైత్రయాత్రకు బ్రేక్



ఐపీఎల్‌లో బోణీ కొట్టని ఢిల్లీ హ్యాట్రిక్ ఓటమి తప్పించుకుంది. కీలక పోరులో సంచలన ప్రదర్శనతో చెన్నైకి చెక్ పెట్టింది. భారీ ఛేదనలో చెన్నై చెన్నై సూపర్ కింగ్స్‌ను ఖలీల్ అహ్మద్ ఆదిలోనే హడలెత్తించాడు. వరుస ఓవర్లలో రుతురాజ్ గైక్వాడ్(1), రచిన్ రవీంద్ర(2)లను ఔట్ చేశాడు. ఆ తర్వాత అజింక్యా రహానే(45), డారిల్ మిచెల్(34)లు కీలక భాగస్వామ్యం నిర్మించారు. దాంతో, బంతి అందుకున్న ముకేశ్ కుమార్ చెన్నైని ముంచాడు. ఒకే ఓవర్లో వరుస బంతుల్లో రహానే(45), రిజ్వీ(1)లను వెనక్కి పంపాడు. అప్పటికీ 15 ఓవర్లకు స్కోర్.. 112/5 సిక్సర్ల శివం దూబే(18) క్రీజులో ఉండడంతో పంత్ పేసర్లతో అటాక్ చేయించి ఫలితం రాబట్టాడు. గత రెండు మ్యాచుల్లో నాటౌట్‌గా సీఎస్కేను గెలిపించిన దూబేను ముకేశ్ ఔట్ చేసి ఢిల్లీని గెలుపు వాకిట నిలిపాడు. ఆఖర్లో జడేజా(21 నాటౌట్), ధోనీ(37 నాటౌట్)లు పోరాడినా ఓటమి తప్పించలేకపోయారు. ఆఖరి ఓవర్లో 41 రన్స్ అవసరం కాగా.. మొదటి బంతికి ధోనీ బౌండరీ బాదాడు. ఆ తర్వాత సిక్సర్, ఆఖరి బంతికి సిక్సర్.. 20 రన్స్ వచ్చాయంతే.

## ఒక్క బంతి వేయకుండానే..
## ఐపీఎల్‌కు హసరంగ దూరం

ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ కు షాకింగ్ న్యూస్. స్టార్ స్పిన్నర్ వనిందు హసరంగ రాకకోసం ఎదురుచూస్తున్న కోట్లాది మంది అరెంజ్ అభిమానులకు నిరాశే మిగిలింది. అతడు మెగా టోర్నీ మొత్తానికి దూరం కానున్నాడు. బంగ్లాదేశ్ పర్యటనలో గాయపడిన ఈ మిస్టరీ స్పిన్నర్ ఇంకా కోలుకోలేదు. దాంతో, అతడు ఐపీఎల్ 17వ సీజన్‌కు అందుబాటులో ఉండడని ఆదివారం శ్రీలంక క్రికెట్ బోర్డు తెలిపింది. ‘ఐపీఎల్ టోర్నీలో హసరంగా ఆడడం లేదు. అతడు త్వరలోనే కాలి మడిమ నిపుణుల(పొడియాట్రిస్ట్)ను కలిసి చికిత్స చేయించుకోనున్నాడు. అనంతరం కొన్నిరోజులు



పునరావాసంలో ఉంటాడు’ అని శ్రీలంక క్రికెట్ సీఈఓ అష్లే డిసిల్వా వెల్లడించాడు. మెరుగైన వైద్య కోసం త్వరలోనే హసరంగా దుబాయ్‌కు వెళ్లనున్నాడు.

**అస్త్రం అవుతాడనుకుంటే..**

ఐపీఎల్ 16వ సీజన్‌లో హసరంగ అదరగొట్టాడు. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తరఫున ఆడిన అతడు ఏకంగా 26 వికెట్లు పడగొట్టాడు. అయితే.. మినీ వేలానికి ముందు ఆశ్చర్యంగా ఆర్సీబీ హసరంగను వదిలేసింది. దాంతో, దుబాయ్‌లో జరిగిన వేలంలో హైదరాబాద్ రూ.1.5 కోట్లకు అతడిని కొన్నది. పదిహేడో సీజన్‌లో హసరంగ తమ ప్రధాన అస్త్రం అవుతాడని హైదరాబాద్ మేనేజ్‌మెంట్ ఎన్నో ఆశలు పెట్టుకుంది. అయితే.. గాయం కారణంగా అతడు టోర్నీ నుంచి వైదొలగడంతో స్పెషలిస్ట్ స్పిన్నర్ లోటుతోనే కమిన్స్ సేన అన్ని మ్యాచ్‌లు ఆడాల్సిన పరిస్థితి ఏర్పడింది. హసరంగా స్థానంలో ఎవరిని తీసుకుంటారు? అనేది ఆరెంజ్ ఆర్మీ ఇంకా వెల్లడించలేదు.

## అందానికే అందానివే.. చీరకట్టులో రాశీఖన్నాసోయగాలు



తెలుగు, తమిళం, హిందీ ప్రేక్షకులకుపెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని పేరు రాశీఖన్నా . ఈ ముద్దుగుమ్మ ఆయా భాషల్లో స్టార్ హీరోలతో కలిసి నటిస్తూ.. వన్ ఆఫ్ ది లీడింగ్ లేడీగా మారిపోయింది. రాశీఖన్నా సుందర్ సి స్వీయదర్శకత్వంలో వస్తున్న అరణ్మనై 4 లో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ మూవీ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌లో తమన్నాతో కలిసి సందడి చేసింది రాశీఖన్నా. చీరకట్టులో మెరిసిపోతూ ఈవెంట్‌కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందిస్లీవ్ లెస్ టాప్‌లో అందాలను ఆరబోస్తూ.. మరోవైపు నడుం ఒంపులతో కుర్రకారును ఫిదా చేసేస్తుంది. చీరకట్టులో హొయలు పోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఈ ఫొటోలు, వీడియోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి.అరణ్మనై ఫ్రాంచైజీ లో వస్తోన్న ఈ మూవీలో తమన్నా, రాశీఖన్నా ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే అరణ్మనై 4 ఫస్ట్ లుక్ పోస్టర్‌ను లాంఛ్ చేయగా.. తల్లి తన కుమారుడు, కూతురును ఓ ఇంట్లోకి తీసుకెళ్తున్న లుక్ సినిమాపై క్యూరియాసిటీతోపాటు అంచనాల అమాంతం పెంచుతోంది.రీసెంట్‌గా విడుదల చేసిన మరో లుక్‌తో .. కొందరంటారు ఈ ఖరీదైన విల్లా చలిగా ఉంటుందని, ఈ భవంతి చాలా చల్లగా ఉంటుందని మరికొందరు చెబుతారు. ఈ ఏప్రిల్‌లో అరణ్మనై 4 వేసవికి చక్కటి నవ్వుతోపాటు చల్లదనాన్ని, థ్రిల్‌లను అందించేందుకు వస్తోంది కావున మీరంతా సిద్ధంగా ఉన్నారా? అంటూ ట్వీట్ చేశారు మేకర్స్. ఫొటో ఫ్రేమ్‌లో సుందర్ సీ, కోవై సరళ, యోగి బాబు కనిపిస్తుండగా.. మరోవైపు తమన్నా, రాశీ ఖన్నా, ఓ విల్లా, దాని ముందు కారును చూడొచ్చు. అరణ్మనై 4 చిత్రంలో కోవై సరళ, యోగిబాబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హిప్ హాప్ తమిఝా మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ మూవీ విడుదల తేదీ పై క్లారిటీ క్లారిటీ రావాల్సి ఉంది.

## మనసు అనేది కోతి అని ఊరకే అనరు కదా..



'మరణం అంటే నాకు భయం. ఒకవేళ నేను చనిపోతే నా కుటుంబసభ్యుల పరిస్థితేంటి? అని ఒక్కోసారి ఊహించుకుంటూ ఉంటాను. అప్పుడు తెలియని భయం నన్ను ఆవహిస్తూ ఉంటుంది. ఓ విధంగా ఇది నా మానసిక దౌర్బల్యం' అంటున్నది అందాలభామ మృణాల్‌ఠాకూర్. ఇటీవల తన వ్యక్తిగత విషయాల గురించి ఇన్‌స్టాలోని అభిమానులతో చిట్‌చాట్ నిర్వహించింది మృణాళ్.'సెలబ్రిటీగా ఉండటం నిజంగానే అదృష్టం. ఈ ప్రపంచం నిన్ను గుర్తు పడుతుందంటే నువ్వు సాధించినట్టే కదా, అలాగే నీ మాటకు సమాజంలో విలువ ఉంటుంది. సమాజాన్ని మార్చే బలం నీకుంటుంది' అంటూ చెప్పుకొచ్చింది మృణాళ్‌ఠాకూర్. మరి సెలబ్రిటీగా ఉండటం వల్ల నష్టాలు? అనడిగితే- 'కుటుంబంతో ఎక్కువకాలం గడపలేం. ఒక్కోసారి ముఖ్యమైన పరిస్థితుల్లో ఫ్యామిలీకి దూరంగా బతకాల్సొస్తుంది. అసలు ఈ బాధలన్నీ ఎందుకు? చక్కగా ఇరవైల్లోనే పెళ్లాడేసి, ఇద్దరు పిల్లల్ని కనేసి, భర్తతో కలిసి చక్కగా వారానికోసారి రెస్టారెంట్‌కి వెళ్లేసి, హాయిగా తినేస్తూ, జీవితాన్ని సరదాగా గడిపేయొచ్చుకదా.. అని అప్పుడప్పుడు నాకూ అనిపిస్తుంటుంది. మనసు అనేది కోతి అని ఊరకే అనరుకదా..' అంటూ అందంగా నవ్వేసింది మృణాళ్‌ఠాకూర్.




## అనన్య నాగళ్ల హార్రర్ డ్రామా తంత్ర ఓటీటీలో ఇంప్రెస్ చేసేనా..?

అనన్య నాగళ్ల నటించిన హార్రర్ డ్రామా . మార్చి 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ధనుష్ రఘుముద్రి, టెంపర్ వంశీ, మీసాల లక్ష్మణ్, కుషాలినీ, మనోజ్ ముత్యం ఇతర నటీనటులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. రీసెంట్‌గా రిలీజైన ఈ చిత్రం మరోసారి వార్తల్లో నిలిచింది. అదేంటంటే థియేటర్లలో సినిమా చూడని వారి కోసం కొత్త అప్‌డేట్ వచ్చింది. తంత్ర పాపులర్ తెలుగుఓటీటీ ప్లాట్ ఫాం ఆహాలో ఏప్రిల్ 5 న ప్రీమియర్ కానుంది. థియేటర్లలో అంతగా ఆకట్టుకోకపోయినా.. ఈ చిత్రం ఓటీటీలో ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు మాత్రం ఇది గుడ్ న్యూస్ అనే చెప్పాలి. ఫస్ట్ కాపీ మూవీస్ అండ్ బీ ది వే ఫిలిమ్స్ బ్యానర్లు సంయుక్తంగా తెరకెక్కించిన ఈ చిత్రానికి ఆర్‌ఆర్ ధృవ సంగీతం అందించాడు. మరి అనన్య నాగళ్లకు ఓటీటీ ప్లాట్‌ఫాంలో ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి.

## ఆ సినిమాలో పాత్ర కోసమే గ్లామర్‌గా కనిపించానే తప్ప ఆ ఇమేజ్ కోసం కాదు



'టిల్లు స్వేర్'తో అందరినీ ఆకట్టున్న నటి అనుపమ పరమేశ్వరన్. ఒద్దికగా ఉండే ఈ చిన్నది.. ఒక్కసారిగా కెరటంలా ఎగిసిపడటంతో అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. ఇదే విషయమై అనుపమను అడిగితే.. లిల్లీ పాత్ర తనకెంతో నచ్చిందని చెప్పుకొచ్చింది. 'నా తొలి సినిమా 'ప్రేమమ్'. అప్పుడు నా వయసు 19 ఏండ్లు. నా కెరీర్ ప్రారంభమై పదేండ్లవుతున్నది. మూడేండ్లుగా ప్రయోగాత్మక పాత్రలను ఎంపిక చేసుకుంటున్నా.ఆ టైమ్‌లో నా దగ్గరికి 'టిల్లు స్కేర్' కథ వచ్చింది. చాలా నచ్చింది. ఆ సినిమాలోని లిల్లీ పాత్రను వదులుకోకూడదని డిసైడ్ అయ్యా. నా కెరీర్‌లో ఈ పాత్ర ప్రత్యేకం. ఇంతకుముందు అన్ని సినిమాల్లో ఒకేలాంటి పాత్రల్లో నటించడంతో బోర్ ఫీలయ్యా! లిల్లీ పాత్ర గ్లామర్‌తోపాటు పెర్ఫామెన్స్‌కు స్కోప్ ఉన్నది. పాత్ర కోసం గ్లామర్‌గా కనిపించానే తప్ప హీరోయిన్ ఇమేజ్ కోసం కాదు.. అయినా అందంగా కనిపించడం మంచిదే కదా!'.. అంటూ నవ్వుతూ చెప్పిందీ గ్లామర్ స్వేర్ గర్ల్!!

## తెలంగాణ యాసలో జెమ్ అనిపించుకున్న సాయి పల్లవి



'బలిసిందారా.. బొక్కలిరగ్గొడ్తా నకరాలా..!' అని తన తొలి తెలుగు సినిమాలోనే కుర్రకారు గుండెల్లో రౌడీపిల్లగా నిలిచిపోయింది సాయిపల్లవి. 'ఫిదా'లో అచ్చ తెలంగాణ యాసలో సాయిపల్లవి చెప్పిన మాస్ డైలాగులు సూపర్ హిట్ అయ్యాయి. ఆ సినిమాలో భానుమతి పాత్ర కోసం ఈ భామ పడ్డ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఎడ్లబండి తోలడం, బురద పొలంలో ట్రాక్టర్ నడపడం అలవోకగా చేయడం ద్వారా ఔను, భాను ఖతర్నాక్ పిల్ల.. ఒక్కటే పీస్ అనిపించుకుంది! తమిళనాడులో పుట్టినప్పటికీ తెలుగమ్మాయి కన్నా స్పష్టంగా మన భాష మాట్లాడుతుంది. మొదటి చిత్రంలో పక్కా తెలంగాణ పల్లెటూరి పిల్లగా మెప్పించిన ఈ తమిళ సోయగం.. ఈసారి ఉత్తరాంధ్ర యాసలో డైలాగ్స్ చెప్పేందుకు సిద్ధమవుతున్నది. నాగచైతన్య సరసన 'తండేల్' చిత్రంలో నటిస్తున్న ఆమె ఆ పాత్ర కోసం సిక్కోలు యాసలో శిక్షణ తీసుకుంటున్నదట. ఆమెకు శిక్షణ ఇచ్చేందుకు చిత్ర దర్శకుడు చందు మొండేటి ప్రత్యేకంగా ఉత్తరాంధ్ర మాండలిక నిపుణుడిని నియమించాడని టాక్. తెలంగాణ యాసలో జెమ్ అనిపించుకున్న సాయి పల్లవి ఇప్పుడు ఉత్తరాంధ్ర స్లాంగ్‌లో ఎలా మెప్పిస్తుందో చూడాలి